నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఆదివారం
5.5.2024



## చదువు స్వల్పం
# ప్రతిభ అమోఘం
## "చింతకింది మల్లేశం":



## చైర్మన్‌తో ముఖాముఖీ



**నూకారపు సూర్యప్రకాశరావు**
**చైర్మన్, నేటి దిన పత్రిక సూర్య**

**గత నెలలో ఏపి సర్కారు వ్యవహరించిన కారణంగా పింఛన్ల పంపిణీలో అనేక ఆందోళనలు జరిగాయా. అసలు వాలంటరీ వ్యవస్థ ఉంటేనే పింఛన్లు పంపిణీ అనే అభిప్రాయానికి వచ్చేలా సిఎస్ వ్యవహరించారన్న ఆరోపణలూ ఉన్నాయి. చాలా మంది వృద్ధులు పింఛన్ల కోసం వచ్చి మృత్యువాత పడిన ఘటనలూ చూసాం. ఈ క్రమంలో ఈ సారైనా పింఛన్ల పంపిణీ సక్రమంగా జరుగుతుందని భావించవచ్చా సార్.**

**మణిశంకర్ వాడ్రేవు, విశాఖపట్నం**

మీరన్నది నిజమే మణిగారూ... ఆంధ్రప్రదేశ్‌లో పింఛన్ల పంపిణీకి సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం సీఎస్ జవహర్ రెడ్డికి కీలక ఆదేశాలు ఇచ్చింది. వృద్ధులకు పింఛన్ల పంపిణీలో ఎలాంటి ఇబ్బంది రాకుండా చూడాలని ఆదేశించారు. గతంలో పింఛన్ల పంపిణీ విషయంలో చాలా ఫిర్యాదులు వచ్చాయని గుర్తు చేసిన ఈసీ.. గతంలో ఇచ్చిన ఆదేశాలను కచ్చితంగా పాటించాలని సూచించింది. ఇంటింటికి పింఛన్లు పంపిణీ చేయాలని.. కుదరని పక్షంలో డీబీటీల రూపంలో చెల్లించాలని తెలిపింది. గతంలో ప్రభుత్వ ఉద్యోగులను పింఛన్ల పంపిణీకి ఉపయోగిం చుకోవాలని ఎన్నికల సంఘం సూచించింది.

ఎన్నికల కోడ్ అమలు దృష్ట్యా లబ్ధిదారులకు ఇబ్బంది లేకుండా చూడాలని కోరింది. పింఛన్ సహా నగదు బదిలీ పథకాలకు అనుసరించాల్సిన మార్గదర్శకాలను మార్చి 30న జారీ చేసినట్లు వెల్లడించింది. ఆ మార్గదర్శకాలను వాస్తవిక దృష్టితో ఆలోచించి అమలు చేయాలని సీఎస్ జవహర్‌రెడ్డికి తేల్చిచెప్పింది. పంపిణీకి శాశ్వత ఉద్యోగులను వినియోగించుకోవాలని స్పష్టం చేసింది. పింఛన్ల ఇంటింటి పంపిణీకి వాలంటీర్లకు ప్రత్యామ్నాయంగా ప్రభుత్వ ఉద్యోగులను వినియోగించుకోవాలని ఈసీ ఆదేశించింది.
ఏప్రిల్ మొదటి వారంతో పోలిస్తే రాష్ట్రంలో ఎండలు మండిపోతున్నాయి. మే మొదటి వారానికి 46 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదవుతాయి. ఎండలకి, వేడిగాలులకి జనాలు బయటకు రాలేని పరిస్థితి. ఈ ఎండల్లో పెద్దవాళ్లు రెండు, మూడు కిలోమీటర్లు వెళ్లి సచివాలయాల వద్ద పింఛన్లు తీసుకోవడమంటే ఇబ్బందిగా ఉందంటున్నారు. సకాలంలో డబ్బు సిద్ధంగా ఉంచుకోవడంతో పాటు, ఇంటింటికీ పంపిణీ జరిగేలా చర్యలు చేపడితేనే లబ్ధిదారులు ఇబ్బంది పడకుండా, అంతా సజావుగా సాగే అవకాశం ఉంటుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**ప్రముఖ బ్యాంకుల్లో యెస్ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్ వంటివి సేవింగ్స్ అకౌంట్ ఛార్జీల్ని సవరించిన సంగతి తెలిసిందే. ఇంకా కొన్ని క్రెడిట్ కార్డులకు సంబంధించి కొత్త రూల్స్ కూడా మే 1 నుంచి అమల్లోకి రాబోతున్నాయి. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ స్పెషల్ ఎఫ్‌డీలో డిపాజిట్ చేసేందుకు గడువు కూడా ముగుస్తోంది. ఇప్పుడు 2024 మే నెలలో రాబోతున్నటువంటి ఆర్థిక పర మార్పుల గురించి కాస్త చెప్పండి**

**మాగంటి విజయరాజశేఖర్, హైదరాబాద్**

అవును కొన్ని బ్యాంకులలో మే 1 నుంచి నిబంధనలు మారుతున్న మాట వాస్తవం. ఆ బ్యాంకులలో ఉన్న సేవింగ్స్ ఖాతాలపైనా చార్జీలు వేసేందుకు తీసుకున్న నిర్ణయాలు మీ జేబుకు చిల్లు పడేలా కూడా చేయొచ్చు. ముఖ్యంగా సేవింగ్స్ అకౌంట్లపై ఛార్జీల గురించి తెలుసుకోవడం వల్ల జాగ్రత్త పడొచ్చు. క్రెడిట్ కార్డులు కొన్ని రివార్డ్ పాయింట్లు తొలగించడం సహా రెంట్ పేమెంట్లపై సర్ ఛార్జీలు వసూలు చేస్తున్నాయి. ఇవి కూడా తెలుసుకోవాలి. స్పెషల్ ఎఫ్‌డీల్లో ఇన్వెస్ట్ చేయడం ద్వారా మంచి రిటర్న్స్ పొందే అవకాశం మిస్ అవుతారు. ఆ మార్పులేంటో చూద్దాం.
చాలా బ్యాంకులు ప్రస్తుతం ఫిక్స్‌డ్ డిపాజిట్లపై అధిక వడ్డీ ఆఫర్ చేస్తూ స్పెషల్ ఎఫ్‌డీ స్కీమ్స్ తీసుకొచ్చిన విషయం తెలిసిందే. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ కూడా స్పెషల్ సీనియర్ సిటిజెన్ కేర్ ఎఫ్‌డీ గతంలో తీసుకురాగా.. దీంట్లో డిపాజిట్‌కు ఆఖరి తేదీ 2024, మే 10 గా ఉంది. సీనియర్ సిటిజెన్ల కోసమే ప్రత్యేకంగా ఈ స్కీమ్‌ను 2020 మేలో లాంఛ్ చేసింది.
భారత్‌లో రెండో అతిపెద్ద ప్రైవేట్ బ్యాంక్.. ఐసీఐసీఐ బ్యాంక్ సేవింగ్స్ అకౌంట్లపై కొత్త ఛార్జీల్ని ప్రకటించింది. ఇది కూడా మే 1 నుంచే అమలవుతుంది. డెబిట్ కార్డులపై వార్షిక రుసుము కింద రూ. 200 చొప్పున వసూలు చేయనుంది. గ్రామీణ ప్రాంతాల్లో రూ. 99 గా ఉంది. చెక్ బుక్స్ విషయంలో ఏడాదిలో 25 చెక్ లీవ్స్ ఫ్రీ కాగా.. ఆపైన ఒక్కో లీవ్‌పై రూ. 4 పడుతుంది. అకౌంట్ క్లోజర్‌కు ఛార్జీల్లేవ్. సిగ్నేచర్ అటెస్టేషన్ కోసం రూ. 100 చెల్లించాలి. స్టాప్ పేమెంట్ ఛార్జీలు– నిర్దిష్ట చెక్స్‌కు రూ. 100 చొప్పున పడుతుంది.
౧౧ మరో ప్రముఖ ప్రైవేట్ బ్యాంక్ అయిన యెస్ బ్యాంక్ కూడా సేవింగ్స్ అకౌంట్ ఛార్జీల్ని సవరించిన సంగతి తెలిసిందే. ఇది కొన్ని సేవింగ్స్ అకౌంట్లను నిలిపివేసింది కూడా. కనీస బ్యాలెన్స్ విషయానికి వస్తే సేవింగ్స్ అకౌంట్ ప్రో మ్యాక్స్ దాంట్లో రూ. 50 వేలు నిల్వచేయాలి. లేకుంటే గరిష్టంగా రూ. 1000 ఛార్జీ పడుతుంది. సేవింగ్స్ అకౌంట్ ప్రో ప్లస్ అయితే రూ. 25 వేలు మినిమం మెయింటెయిన్ చేయాలి. లేకుంటే గరిష్టంగా రూ. 750 పడుతుంది. సేవింగ్స్ అకౌంట్ ప్రోలో రూ. 10 వేలు కనీసం ఉండాలి. ఛార్జీ రూ. 750 గా ఉంది.
దీంట్లో డెబిట్ కార్డు యాన్యువల్ ఫీజు ఎక్కువగానే ఉంది. ఎలిమెంట్ డెబిట్ కార్డు వార్షిక రుసుము రూ. 299 గా ఉంది. ఎంగేజ్ డెబిట్ కార్డు వార్షిక ఫీజు రూ. 399 కాగా.. ఎక్స్‌ప్లోర్ డెబిట్ కార్డు రుసుము రూ. 599 గా ఉంది. రూపే డెబిట్ కార్డు (కిసాన్ అకౌంట్) రూ. 149 గా ఉంది. ఏటీఎంల్లో అయితే మొదటి 5 ట్రాన్సాక్షన్లకు ఛార్జీలు ఉండవు. ఆపై ప్రతి ట్రాన్సాక్షన్‌పై రూ. 21 చెల్లించాలి. ఇవన్నీ పరిగణలోకి తీసుకోండి

## లెజెండ్

# త్యాగానికి ప్రతిరూపం త్యాగరాయ శెట్టి



మద్రాసులోని టి.నగర్ పేరు తెలియని వారుండ రేమో. భారత స్వాతంత్ర్యం సాధించడానికి మ్మందు , మద్రాస్ ప్రెసిడెన్సీగా, 1947 ఆగస్టు 15 న మద్రాస్ ప్రావిన్స్ గా, 1950 జనవరి 26 న భారత ప్రభుత్వం దీనిని మద్రాస్ రాష్ట్రంగా ఏర్పాటు చేయబడింది.
1950 లో రాష్ట్రంగా ఏర్పడిన సమయంలో, ప్రస్తుత తమిళనాడు మెంత్తం, కోస్తా ఆంధ్ర, రాయలసీమ, ఉత్తర కేరళలోని మలబార్ ప్రాంతం, దక్షిణ కేరళ లోని బళ్లారి ఇందులో భాగంగా ఉండేవి. 1857నాటికి మద్రాసు, కలకత్తా, బొంబాయిలో విశ్వవిద్యాలయాలను ఇంగ్లీషు వారు స్థాపించారు. పాలనా వ్యవహారాలు, రాజకీయ కార్యకలాపాలకు మదరాసు కేంద్రంగా ఉండడం తెలుగు ప్రాంతం అధికంగా మద్రాసు రాష్ట్రంలో అంతర్భాగం కావడం, సాహిత్యం, సినిమా తదితర రంగాలకు మదరాసు ప్రాంతంతో విడదీయరాని సంబంధం ఉండేది. అందుకేనేమో నాటి అపరాధ పరిశోధన రచనలలో (డిటెక్టివ్ నవలలు) మదరాసు, టి.నగర్ ఎక్కువగా చోటు చేసుకునేది. సినీ పరిశ్రమ కేంద్ర స్థానమైన మదరాసులో దక్షిణాది సినీ తారల సినీ తారల చిరునామాలకు సుపరిచిత మైన పేరు టి. నగర్. ఆ పేరు ఎలా వచ్చిందో నేటితరం చాలా మందికి తెలియదు. టి.నగర్ అంటే త్యాగరాయ నగర్. జస్టిస్ పార్టీ తొలి అధ్యక్షులు, మద్రాసు మాజీ మేయర్ సర్ పిట్టి త్యాగరాయ శెట్టి పేరు మీద వెలసినదే టి. నగర్.
త్యాగరాయ శెట్టి మద్రాస్ నగరంలో ఎగత్తూర్ లో 27-4-1852 ఎప్రిల్ 27న న తెలుగు సంపన్న దేవాంగ కుటుంబంలో జన్మించిన చేనేత ముద్దు బిడ్డ. స్వాతంత్ర్యానికి పూర్వమే మద్రాస్ ప్రెసిడెన్సీ కి ముఖ్యమంత్రి అయ్యే అవకాశాన్ని నైతిక విలువలకు కట్టుబడి తిరస్కరించిన వీరిది మహెూన్నత వ్యక్తిత్వం ఆయనది. త్యాగాలతో నైతిక విలువలతో జీవితమంతా ప్రజా సేవలోనే గడిపిన త్యాగశీలి. త్యాగరాయ శెట్టి గారు ప్రసిద్ధ న్యాయవాది, ప్రముఖ పారిశ్రామికవేత్త, గొప్ప రాజకీయ వేత్త , మూడు రంగాలను చక్కగా సమన్వయం చేసుకుంటూ ప్రజాసేవలో పునీతులు అయ్యారు.
మద్రాస్ నగరంలోనే ప్రాథమిక మరియు ఉన్నత విద్యనభ్యసించి 1873 లో న్యాయ శాస్త్రంలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. 1882 నుండి1922 వరకు 40 సంవత్సరాల పాటు మద్రాసు ప్రెసిడెన్సీ కార్పోరేషన్ మెంబర్ గాను చివర మూడు సవంత్సరాలు మేయర్ గాను అత్యంత సమర్థవంతంగా, ప్రజా సేవే లక్ష్యంగా పనిచేశారు.
విద్య అభివృద్ధి కొరకు 1897 లో నార్త్ మద్రాస్ హిందూ హైస్కూల్ స్థాపించారు. అంచెలంచెలుగా అభివృద్ధి చెంది1950 నాటికి త్యాగరాయ కళాశాలగా రూపు దిద్దుకుంది. సౌత్ ఇండియా ఛాంబర్ ఆఫ్ కామర్స్ వ్యవస్థాపకుల్లో ఒకరు. 1910 నుండి 1921 వరకు ప్రెసిడెంట్ గా పని చేశారు. 1919 లో దివాన్ బిరుదుతో పాటు 1921లో సర్ బిరుదు వరించింది. త్యాగరాయ శెట్టి మొదట కాంగ్రెస్ వాది. క్రియాశీలక నాయకులు. తరువాత జస్టిస్ పార్టీ కి మొదటి అధ్యక్షులు. మరణించే వరకు జస్టిస్ పార్టీ అధ్యక్షుడిగా పని చేశారు. పెరియార్ రామస్వామి నాయకర్ జస్టిస్ పార్టీ అధ్యక్షుడయ్యాక జస్టిస్ పార్టీని పేరు మార్చి "ద్రవిడ కజగం"గా మార్చారు. అందులోంచే డియంకె, అన్నా డియంకె పుట్టాయి. జస్టిస్ పార్టీ ఆశయాలకు , ద్రవిడ కజగం, డియంకె, అన్నా డియంకె లకు స్ఫూర్తిదాత త్యాగరాయ శెట్టి.
బడుగు బలహీన, అట్టడుగు వర్గాల శ్రేయస్సు లక్ష్యంగా, పెత్తందారీ ఆధిపత్యాన్ని నిరసిస్తూ సి.నటేషన్ మొదలియార్, డాక్టరు టి.ఎం. నాయర్ మరి 30 మంది, ప్రముఖులతో కలిసి జస్టిస్ పార్టీని స్థాపించారు.
1920 లో అయన నాయకత్వం లోనే జస్టిస్ పార్టీ 98 సీట్లకు గాను 63 సీట్లు గెలిచి, అఖండ విజయం విజయం సాధించింది. మద్రాస్ రాష్ట్రానికి ముఖ్య మంత్రిగా త్యాగరాయ శెట్టిని నాటి మద్రాస్ ప్రెసిడెన్సి గవర్నర్ వెల్లింగ్టన్ ఆహ్వానించారు. అయితే త్యాగరాయ శెట్టి నైతిక విలువలకు కట్టుబడి రాజకీయ పార్టీ అధిపతి క్యాబినెట్ లోను కూడా పదవిలో ఉండకూడదన్న "నైతిక కారణంగా" నిరాకరించారు.
దక్షిణాది ప్రజలు ఆదరించి అభిమానించే ప్రజా సేవకుడు ప్రజా నాయకుడు. జీవితమంతా చేనేత ఉద్యమాలకు చేనేత సంఘాలకు చేనేత విద్యార్థులకు విరివిగా విరాళాలు ఇచ్చి సహాయం చేసి, చేనేతను ప్రోత్సహించారు.
సర్ పిట్టి త్యాగరాయ శెట్టి ఏప్రిల్ 28,1925 న తుది శ్వాస విడిచారు. 40 సంవత్సరాల వీరి నిస్వార్థ సేవకు గుర్తింపుగా కార్పొరేషన్ కార్యాలయం ముందు త్యాగరాయ శెట్టి విగ్రహం ప్రతిష్ఠించారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల...**
**9440595494**

## నవ కవిత్వం

### ఈ పాపం ఎవరిది ?




చెట్లనన్ని నరుకుతూ
అడుగుకొక్క రాయిని
నాటుతుంటిమి
గాలి రావట్లేదని గాయి గాయి
చేస్తూ
నిలువ నీడ లేదని
నిట్టూర్చుతుంటిమి
చెరువులనన్ని ఆక్రమిస్తూ
అందమైన ఇండ్లను
కట్టుకుంటుంటిమి
భూమిని నీళ్ల కోసం నిలువెల్లా
జల్లెడ బడుతూ
దాహం తీరడం లేదని దిక్కులు
చూస్తుంటిమి
మోటారు కార్లు, ఏసీలు,
రిఫ్రిజిరేటర్లు వాడుతూ
కంపెనీలు, కారా   నాలతో
కాలుష్యం పెంచుతుంటిమి
వడివడిగా ఓజోన్ పొరకు బొక్కలు
పెడుతూ
సూర్య తాపానికి తాళలేక తంటాలు
పడుతుంటిమి
కాలుష్యాలకు ప్రధాన కారకులమై
స్వార్థంతో అడవులకు
అగ్గిపెడుతుంటిమి
పచ్చని ప్రకృతిని చెరబడుతూ
ప్రళయ కాలానికి దగ్గరవుతుంటిమి
నిప్పుల కుంపటి నీలాకాశం
ఉక్కపోతకు ఊపిరి సలపని
భూలోకం
వేడిగాలికి విలవిలలాడుతున్న వన్య
ప్రాణులు
వడగాలులకు కొడిగడుతున్న
ప్రాణాలు
దాహానికి గొంతు తడారుతుంటే
ఎండకు తలమాడి మసైతుంటే
ఓ మనిషి...?ఎంతకు ఉలకవు
పలకవు !
ఇంతకీ, ఈ పాపం ఎవరిది...?

**డా.ఎడ్ల కల్లేశ్**
**9866765126**

## లేఖలు

**ముఖచిత్ర కథనం బాగుంది** ఆదివారం అనుబంధంలో రైల్వేల గురించి ఆశక్తికర కథనం ప్రచురించిన మీకు, రచయితకు ధన్యవాదాలు. మాకు ఇంతవరకు తెలియని ఎన్నో అంశాలను ( ప ్ న ా ్ త వి స ్ రా ్ త వివరణాత్మకంగా రచించిన సీనియర్ జర్నలిస్టు వివి రావుగారికి ధన్యవాదాలు. ప్రత్యేక వ్యాసం ప్రచురించిన సంపాదక వర్గానికి, సూర్య యాజమాన్యానికి ధన్యవాదాలు. ఈ తరహా మరిన్ని వ్యాసాలు ప్రచురిం చాలని కోరుకుంటున్నాం. ప్రచురించిన ఎడిటర్, యాజమాన్యాలకు ధన్యవా దాలు. సందర్భాను సారంగా మన పత్రికలో ప్రత్యేక వ్యాసా లు రాయించి ప్రచురిస్తున్న మీకు, సంపాదక వర్గానికి కృతజ్ఒతలు. తెలుగు భాషపైనా ఓ ప్రత్యేక కాలమ్ నిర్వహిస్తే బాగుం టుంది. భాషను మర చిపోయి బావ దారిద్రంలో ఉన్న వారికి ఉపయోగ పడుతుందని నా మనవి.

**– వారాంతపు రజనీ, వరంగల్**
**–బి మధుశేఖర్, హైదరాబాద్**




**సినిమా రివ్యూలు బాగున్నాయ్**

వారం వారం విడుదలవుతున్న చిత్రా లలో మంచి చెడ్డలను, నటీ నటులు, సాంకేతిక నిపుఫణుల పనితీరును అర్థవంతంగా వివరి స్తున్న విశ్లేషకు లకు ధన్యావాదా లు. ప్రధానంగా ధియేటర్లలోకి రాకుండా ఓటిటికే పరిమితమవు తున్న సినిమా లపైనా విశ్లేషణలే చేస్తుండటం హర్షించదగ్గది.

**– ముక్కామలపద్మావతి, హైదరాబాద్**

**కథలు బాగున్నాయి**

వారం వారం ప్రచురిస్తున్న కథలు బాగున్నాయి కొత్త రచయితలకు మీరందిస్తున్న ప్రోత్సాహం బాగుం ది. . రచిత కథనా న్ని బాగా నడిపిస్తున్నారు. మంచి రచ నలు అందిస్తున్న మీకు ధన్యవా దాలు

**–శ్రీవల్లి తన్మయ్, హైదరాబాద్,**

## ఓటరన్నా... ఓ ఓటరన్నా..




ఓటరన్నా... ఓ ఓటరన్నా...
నోటుకు నీ ఓటు నీచమన్నా
కడు నీచమన్నా... పాడు బ్రతుకన్నా
భవితే నాశనమన్నా వినాశనమన్నా

పచ్చగా మనదేశం ఎదగాలన్నా
మచ్చలేని మనిషిగా బ్రతకాలన్నా
విచక్షణతోనే వోటు వేయాలన్నా
విచారించి మంచికి చోటివ్వాలన్నా

ప్రజాస్వామ్య మన్న గలగాలన్నా
ప్రజలందరు క్షేమంగా ఉండాలన్నా
ప్రగతి బాట దేశమే పట్టాలన్నా


జగతి శాంతి గీతమే పాడాలన్నా
సమతా మమతలు వెల్లి విరియాలన్నా
సమభావనతో జగమే మెలగాలన్నా
లౌకిక రాజ్యం  కొనసాగాలన్నా
మకిలీ మనుషులు మట్టి కరవాలన్నా

ప్రతి ఒక్కరూ ఓటును వెయ్యాలన్నా
నీతికి నిత్య హారతులే పట్టాలన్నా
అవినీతి పరుల భరత  పట్టాలన్నా
భావి పౌరుల బాసట కావాలన్నా

**గుండాల నరేంద్ర బాబు**
**9493235992**

ఫన్ చ్







నారు

# సూర్య బుడత

బాలల కథ


## ఏకాగ్రత


బాలయ్య ఊరగాయలు వ్యాపారం చేసేవాడు. అతనికి శర్వాణి కూతురు, సుజయ్ కొడుకు. శర్వాణి ఇంజనీరింగ్ చదువుతోంది. చదువులో ముందంజ లో ఉంటుంది. సుజయ్ చురుకైన పిల్లాడు. ప్రయివేట్ పాఠశాల లో ఎనిమిదవ తరగతి చదువు తున్నాడు. కాని చదువులో వెనుక బడి పోయాడు. సుజయ్ చదువులో వెనుక పడడటంతో తండ్రి బాలయ్య మదన పడి పోయేవాడు. పాఠశాల ప్రధానో పాధ్యాయుడుతో చాలా సార్లు మాట్లాడాడు,సుజయ్ పై శ్రద్ధ చూపమని. ప్రతిరోజు క్రమం తప్పకుండా సుజయ్ పాఠశాలకువెళ్ళేవాడు. అయినా ఎందుకో చదువు పై ఏకాగ్రత పెట్టేవాడు కాదు. కొన్నిరోజులు బాలు సుజయ్ మానసిక పరిస్థితిని గమనించి ఓ నిర్ణయానికి వచ్చాడు. తను చదివే ప్రయివేట్ పాఠశాల ఇరుకు గదుల్లో కిక్కిరిసి ఉండటం,ఆడుకోడానికి విశాలమైన ఆటస్థలం లేకపోవడం, పాఠశాల పనిగంటలు మొత్తం చదువు పేరుతో మానసికంగా యంత్రంలా తయారై శారీరక వ్యాయామం లేకపోవడం అని గ్రహించి ప్రభుత్వ పాఠశాలల్లో సుజయ్ ని చేర్పించాడు. అక్కడ విశాలమైన తరగతి గదులు, ఆడుకోవడానికి ఆటస్థలం ,వ్యక్తిగత శ్రద్ధ చూపే ఉ




పాధ్యాయులు ఉన్నారు. ఆరు నెలల్లో సుజయ్ లో మార్పు వచ్చింది. పాటలతో చదువుతూ ఉల్లాసంగా తన చదువును కొనసాగించి మంచి మార్కులు తెచ్చుకోవడం ప్రారంభించాడు. పదవ తరగతిలో పాఠశాలకు ప్రథమ స్థాయిలో నిలిచి,ఆటల పోటీల్లో అనేక పతకాలు సాధించాడు. పిల్లలని నిత్యం చదువు పేరుతో బంధించి మానసిక ఉల్లాసాన్ని సృజనాత్మకతను ఇవ్వకపోతే దేనిపైనా ఏకాగ్రత ను ఉంచలేరని బాలయ్య గ్రహించాడు. సుజయ్ చదువుపై ఏకాగ్రత పెట్టి గాడిలో పడినందుకు తండ్రి బాలయ్య ఊపిరి పీల్చుకున్నాడు.

ఎకయ్యూరు బాలసుబ్రమణ్యం
9441791239





## Spot 10 differences




| | | | |
|---|---|---|---|
| | 2 | 4 | |
| 1 | | | 3 |
| 4 | | | 2 |
| | 1 | 3 | |

# నష్టపోతున్న తెలంగాణ కార్మికవర్గం

15 వేలకు పైగా కర్మాగారాలు, దేశంలోనే రెండో అత్యధిక సంఖ్యలో ప్రత్యేక ఆర్థిక మండలాలు (ఎస్ ఈజెడ్ లు)కలిగిన పారిశ్రామిక శక్తిగా తెలంగాణ దూసుకుపోతోంది. రాష్ట్ర జీడీపీలో ఉత్పాదక రంగం 11 శాతం తోడ్పాటుతో పాటు తలసరి జీఎస్ డీపీలో గణనీయమైన పురోగతిని సాధించి, 2021-22లో రాష్ట్ర జీఎస్ఓపి ర్యాంకింగ్స్లో తెలంగాణా 5వ స్థానంలో నిలిచింది.

అయితే తెలంగాణ శ్రామికశక్తిలో కేవలం 10శాతం మంది మాత్రమే తయారీ రంగంలో ఉన్నారు, మరోవైపు ఎస్ఓడీపీలో 18 శాతం వాటా అందిస్తున్న వ్యవసాయ రంగంలో 47 శాతం మంది పనిచేస్తూ ఉన్నారు.

యుక్తవయస్కులు, జనాభాలో 70 శాతం మంది పని చేసే వయస్సులో వున్న ప్రజలు, 20 లక్షల మందికి పైగా యువ ఉద్యోగార్థులు 2030 నాటికి ఉద్యోగ మార్కెట్లోకి ప్రవేశిస్తారు. వీరితో పాటు వ్యవసాయ రంగం నుండి కూడా అనేక మంది బయటకు వచ్చే అవకాశం వుంది. ఇలాంటి కీలక లక్ష్యాల్ని సాధించేలా ఉత్పాదక ఉద్యోగాలను సృష్టించడమే ప్రధాన లక్ష్యం.



అయితే ఉద్యోగాలను ఎలా జోడించాలి? మనం పెట్టుబడులను ఆకర్షించి వేగంగా వృద్ధి చెందాలి. యువతరం, ప్రముఖ ఐటీ, ఐటీయేతర రంగాలతోపాటు ఫార్మా రంగంలో ఆధిపత్యమే తెలంగాణ బలం. ఈ శక్తిని వినియోగించాల్సిన అవసరం ఉంది. అయితే, వియత్నాం లాంటి ఇతర సారూప్య స్థానాల్లో ఉన్న దేశాలకు భిన్నంగా, తయారీరంగంలో శ్రామికులను వినియోగించుకోవడంలో తెలంగాణ పోటీ పడాలి. దురదృష్టవశాత్తు, మన కార్మిక చట్టాల లాంటి కృత్రిమ అడ్డంకుల వల్ల చాలా సందర్భాలలో మనం వెనుకబడి ఉన్నాము!

ఉదాహరణకు వియత్నాంను తీసుకుందాం. వియత్నాం తెలంగాణకు ఎంతో దూరంలో లేని చిన్న దేశం. దీని జనాభా 9.6 కోట్లు. 3.5 కోట్లున్న తెలంగాణ జనాభాతో పోలిస్తే దాదాపు 2.7 రెట్లు ఎక్కువ. అయితే, వియత్నాం జిడిపి తెలంగాణ కంటే 144శాతం ఎక్కువ. సరుకుల ఎగుమతులు కూడా తెలంగాణా కంటే 38 రెట్లు ఎక్కువ. నియామకాలు, కార్యకలాపాల్లో సరళతకు వియత్నాం కార్మిక నిబంధనలు అనుమతినిస్తాయి. ఫలితంగా ఇది కార్మికులకూ, సంస్థలకూ ప్రయోజనం చేకూరుస్తుంది.

అనేక రంగాల్లో కార్మిక నిబంధనలు తెలంగాణకు సవాలుగా ఉంది. మహిళలను నియమించుకోవడంపై ఆంక్షలు ఉన్నాయి - మహిళలు రాత్రిపూట కర్మాగారాల్లో పనిచేయడానికి అనుమతించబడరు. 'ప్రమాదకరమైన' కార్యకలాపాల్లో వారిని నియమించుకోవడంపై ఆంక్షలు ఉన్నాయి. ఇటువంటి నిబంధనలు ఉపాధికి అవరోధాలను సృష్టిస్తాయని గుర్తించి, ఆయా సంస్థలను (తెలంగాణ షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం ప్రకారం) రాత్రి సమయంలో మహిళలను నియమించుకోకుండా మినహాయించింది, అయితే, ఫ్యాక్టరీలు కూడా ఇదే విధమైన మినహాయింపు కోసం ఎదురు చూస్తున్నాయి. ఈ విషయంలో కంపెనీలు కూడా పరిమితులను ఎదుర్కొంటాయి. ఉదాహరణకు, ఓవర్టైమ్ గంటలపై తక్కువ పరిమితులు, నిర్ణీత పని గంటలు ఉత్పాదకతను ప్రభావితం చేస్తాయి, కార్యకలాపాలను తగ్గించే సంస్థలపై కఠినమైన ఆంక్షలు కూడా ఉన్నాయి - వందకుపైగా సిబ్బంది ఉన్నపుడు కార్మికులను తొలగించడానికి కంపెనీలకు అనుమతి అవసరం. అలాగే ఆ సందర్భాలలో కూడా అసంబద్ధమైన లాస్ట్ ఇన్ ఫస్ట్ అవుట్ (%ూ×ఖీూ%) నియమాన్ని అనుసరించాలి.

ఈ పరిమితుల ఫలితాలేమిటి? అంతిమంగా నష్టపోయేది తెలంగాణా కార్మికుడే. అలాగే మహిళలు ఎక్కువ సంపాదించే అవకాశాలను కోల్పోతారు. లీన్ పీరియడ్స్ కార్మికులు ఓవర్టైమ్ వేతనాలను కోల్పోతారు, ఎందుకంటే ఈ సమయంలో కంపెనీలు ఓవర్టైమ్ ను అమలు చేయడం ఆచరణీయం కాదు కాబట్టి. సంక్లిష్ట సమయాల్లో శ్రామిక శక్తిని తగ్గించడం బాధాకరమని భావించిన కంపెనీలు భారీ నియామకాలకు వెనుకాడతాయి. మొత్తం మీద, సంస్థలు గట్టి పోటీ ఇవ్వడం చాలా కష్టం. కొన్ని విజయవంతమైన సంస్థలను మాత్రమే చూసి, అన్నీ బాగానే ఉన్నాయని మనం భావిస్తున్నాము.

మరోవైపు, ఈ ప్రతిబంధకాలు తొలగినపుడే తెలంగాణలో కార్మికులు అనేక ప్రయోజనాలు పొందుతారు. ఈ సంస్కరణలన్నీ ఎక్కువ మంది కార్మికులను నియమించుకునేలా సంస్థల్లో విశ్వాసాన్ని పెంచుతాయి, ఈ ప్రక్రియలో మరిన్ని ఉద్యోగ అవకాశాలను సృష్టించవచ్చు. ఇవి కార్మికుల్లో పోటీని పెంచుతాయి. ఎక్కువ మంది కార్మికులను ముఖ్యంగా ఎక్కువ మంది మహిళల్ని సిబ్బందిలోకి ఆకర్షించే అవసరం ఏర్పడుతుంది. ఇది ఉద్యోగ పరిస్థితుల మెరుగుకు, ఆరోగ్యకరమైన పోటీకి దోహదపడుతుంది. స్ప్రెడ్-ఓవర్ గంటలు, ఓవర్టైమ్ గంటల పెరుగుదల కార్మికులకు అవసరమైనప్పుడు ఎక్కువ సంపాదించే సౌలభ్యాన్ని, ప్రత్యేకించి వ్యవసాయంలో ఉపాధి అవకాశాలు సన్నగిల్లిన సందర్భాల్లో(లీన్ పీరియడ్) అందిస్తుంది. చివరగా, ఇది తెలంగాణలో సగటు ఆదాయం పెరుగుదలకు దారి తీస్తుంది. వారి జీవన నాణ్యతను గణనీయంగా మెరుగుపరుస్తుంది.

మహిళలు రాత్రిపూట పని చేయడానికి అనుమతించడం, ఓవర్టైమ్ గంటలను పెంచడం లాంటి మార్పులను ఇక్కడ చర్చించినప్పటికీ దీనిని వ్యతిరేకించేవారు తరచుగా 'యాంటి వర్కర్స్' అని నిందించినప్పటికీ కార్మికులే గొప్ప లబ్దిదారులు. అత్యధిక వేతనాలను ఆర్జించే, 'మెరుగైన' ఉద్యోగాలలో నిమగ్నమై ఉండటమే వారికి అతిపెద్ద ప్రయోజనం. కంపెనీల మధ్య పోటీ కష్ట సమయాల్లో కార్మికులకు అత్యుత్తమ భద్రతను అందిస్తుంది.

తెలంగాణా, వియత్నాం పోలికను మరోసారి పరిశీలిద్దాం. పరిశ్రమలపై దృష్టి సారించడం ద్వారా వియత్నాం అధిక జీడీపీని, ఎగుమతులనూ సాధించింది. ఈ క్రమంలోనే ఆ దేశ ప్రయోజనాలతోపాటు, అక్కడి కార్మిక లోకానికీ ప్రయోజనం చేకూరింది.

మహిళలు రాత్రిపూట పని చేయడానికి అనుమతించడం, ఓవర్టైమ్ గంటలను పెంచడం లాంటి మార్పులను ఇక్కడ చర్చించినప్పటికీ దీనిని వ్యతిరేకించేవారు తరచుగా 'యాంటి వర్కర్స్' అని నిందించినప్పటికీ కార్మికులే గొప్ప లబ్దిదారులు. అత్యధిక వేతనాలను ఆర్జించే, 'మెరుగైన' ఉద్యోగాలలో నిమగ్నమై ఉండటమే వారికి అతిపెద్ద ప్రయోజనం. కంపెనీల మధ్య పోటీ కష్ట సమయాల్లో కార్మికులకు అత్యుత్తమ భద్రతను అందిస్తుంది.

తెలంగాణా, వియత్నాం పోలికను మరోసారి పరిశీలిద్దాం. పరిశ్రమలపై దృష్టి సారించడం ద్వారా వియత్నాం అధిక జీడీపీని, ఎగుమతులనూ సాధించింది. ఈ క్రమంలోనే ఆ దేశ ప్రయోజనాలతోపాటు, అక్కడి కార్మిక లోకానికీ ప్రయోజనం చేకూరింది. ఫలితంగా తెలంగాణకు రావాల్సిన పెట్టుబడులను ఆకర్షించడంలో వియత్నాం విజయం సాధించింది. దీంతో వియత్నాంలోని కార్మికులే ఎక్కువగా లబ్ధి పొందుతున్నారు.

గత కొంతకాలనుంచి తెలంగాణ అనేక సామాజిక ఉద్యమాలకు నాయకత్వం వహిస్తోంది. ఐటీ, ఐటీయేతర ఫార్మాస్యూటికల్, లైఫ్ సైన్సెస్, ఎలక్ట్రానిక్స్, తదితర రంగాలలో కూడా రాష్ట్రం భారతదేశంలోనే అత్యుత్తమంగా ఉంది. అయినప్పటికీ, దాని సామర్థ్యంతో పోలిస్తే ప్రత్యేకించి ప్రపంచవ్యాప్తంగా పోల్చినట్లయితే ఇది ఇప్పటికీ చాలా చిన్నది. తెలంగాణ తన ప్రత్యేకమైన శ్రామిక శక్తిని త్వరగా ఉపయోగించుకోకపోతే, సృష్టించుకున్న ఉద్యోగాల సంఖ్య కొత్త ఉద్యోగార్థుల అవసరాలను తీర్చదు. ఇది ప్రతి ఒక్కరిపైనా ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. కనుక తెలంగాణాలో కార్మిక చట్టాల సంస్కరణలు ఇకపై ఎంతమాత్రం ఆప్షనల్ కాదు. నేటి అవసరం.

**ఇషితా జైన్,**
**సీనియర్ ప్రోగ్రామింగ్ అసోసియేట్**

**వినయ్ రమేష్,**
**ఫౌండేషన్ ఆఫ్ ఎకనమిక్ డెవలప్మెంట్,**
**సీవోవో**



పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

ఈవారం కథ

# డాక్టరు గారు

డాక్టర్ అప్పారావు గారిని ఇక్కడ అస్సలూహించలేదు.ఆయన మీద నాకు అంత మంచి అభిప్రాయమేమీ లేదు.ఆయన చేతి చలువ గురించి అంతా బాగా చెప్పుకుంటారు.వంక పెట్టింది ఎవ్వరూ లేరు మా పట్టణం లో.అయితే ఆయన డబ్బు వ్యామోహం మాత్రం జగమెరిగిన సత్యం.ఆయన.. అదీ ఇక్కడ..

గతంలోకి జారుకున్నాను.

*** *** ***

సాలూరు లో బ్యాంకు మేనేజర్ గా ట్రాన్స్‌ఫర్ మీద వచ్చాను. ఈ ఊళ్ళో తెలిసిన వాళ్ళెవరూ లేరు ఒక్క శేఖరం తప్ప.వచ్చిన వారంలోనే ఆరోగ్యం కొంచెం చెడింది.ఒక రోజు కడుపులో నొప్పి.వాంతులు.ఊళ్ళో పెద్దగా ఆధునిక ఆసుపత్రులేమీ లేవు. గవర్నమెంట్ ఆసుపత్రి ఉంది కానీ కొంచెం తాహతు ఉన్నవారు అటువైపు చూడడం తక్కువ.బ్యాంకులో ఉండగా ఇబ్బంది వచ్చినందున అక్కడి ఉద్యోగుల్ని వాకబు చేస్తే డాక్టర్ అప్పారావు గారి గురించి చెప్పారు. వెంటనే ఆయన దగ్గరకు తీసుకు వెళతామన్నారు.సరేనన్నాను.

డాక్టరు గారు చూసి హాస్పిటల్ లో జాయిన్ అవ్వాలని చెప్పారు.చేతికి సెలైన్ ఎక్కించారు.

నన్ను చూడడానికి శేఖరం వచ్చాడు.

" ఇప్పుడెలా ఉందిరా?"

" కొంచెం బాగుందిరా.రెండ్రోజులు బెడ్ మీద ఉండాలని చెప్పారు."

" అప్పారావు గారు మంచి డాక్టర్ రా.జబ్బు తగ్గడం గ్యారెంటీ. అలాగే డబ్బు తగ్గడం కూడా డబుల్ గ్యారెంటీ."

" జబ్బు తగ్గితే చాలు కదరా. డబ్బు ఎక్కడ మాత్రం ఖర్చవ్వదు?"

" అవుననుకోరా. కానీ బొత్తిగా మొహమాటం లేని మనిషి. ఫలానా ఇంత అంటే అంత ఇవ్వాల్సిందే. లేకపోతే కుదరదంటాడు.డిస్కౌంట్ అడిగితే 'కూరగాయల బేరాలు చేయొద్దంటూ' కసురుకుంటాడు."

" సరే లేరా. అవన్నీ మనకెందుకు?ఉపశమనం కలిగింది చాలు."అంటూ ఆ వాదన కు ముగింపు పలికాను.

రెండ్రోజుల తర్వాత డాక్టర్ గారు డిశ్చార్జ్ చేస్తూ చెప్పారు " ప్రస్తుతానికి మీకు సమస్య తగ్గింది. గాల్ బ్లాడర్ లో రాళ్ళున్నాయి. ఎప్పటికైనా మీకు ఆపరేషన్ చెయ్యాల్సి వస్తుంది.తొందరేం లేదుగానీ మీరు అందుకు సిద్ధంగా ఉండండి."

" మీరు చేస్తారా? "

"మీకిష్టమైతే చేస్తాను. కానీ ఇప్పటికిప్పుడే అవసరం లేదు."

అలాగేనంటూ బయటపడ్డాను.రెండ్రోజులకు వేసిన బిల్లు చూస్తే శేఖరం మాట నిజమేననిపించింది.

*** *** ***

నెల తర్వాత.. వైజాగ్ వెళ్ళినపుడు కార్పొరేట్ ఆసుపత్రికి వెళ్లి పూర్తి చెక్ అప్ చేయించుకున్నాను.అక్కడి డాక్టర్ కూడా అదే చెప్పారు.యదాలాపంగా ఎక్కడ పనిచేస్తున్నారని అడిగితే చెప్పాను."

ఓ . అక్కడ మా గురువుగారు డా.అప్పారావు గారుంటారు. మీకు తెలుసా?"

" తెలుసు డాక్టర్. నెల క్రితం ఆయన దగ్గరే ట్రీట్మెంట్ తీసుకున్నాను.ఆయన సలహా మీదే ఇక్కడికి వచ్చాను."

" అయితే మీకొక సీక్రెట్.ఇలా చెప్పానని తెలిస్తే మా హాస్పిటల్ వాళు నన్ను ఉద్యోగంలోంచి పీకేస్తారు. అప్పారావు గారి దగ్గర ఆపరేషన్ చేయించుకోండి. చాలా బాగా చేస్తారు. ఇది నా సలహా.అక్కడొద్దు అనుకుంటేనే ఇక్కడ చేయించుకోండి.బాగానే చేస్తాం కానీ నా దృష్టిలో ఆయనే ఫస్ట్ ఛాయిస్."

ఒకసారి ఒక డాక్టర్ అలా అన్నతర్వాత అక్కడ చేయించుకోగలమా? అందుకనే తిరిగి సాలూరు వచ్చి అప్పారావు గారి హాస్పిటల్ లోనే సర్జరీ చేయించుకున్నాను.బిల్లు మాత్రం కార్పొరేట్ ఆసుపత్రిని మించి పోయింది.అదీ ఈ చిన్న పట్టణంలో.

నేను బెడ్ మీద ఉన్నప్పుడే పక్క బెడ్ మీదకు ఒక విచిత్రమైన కేసు వచ్చింది.ఆయన వయసు తొంబై సంవత్సరాలు.ఏదో పెద్ద సమస్యే. మరి బతకడం కష్టమని వైజాగ్ లో తేల్చేసి పంపించేశారు. అక్కడెవరూ టేక్ అప్ చెయ్యడం లేదట వేస్ట్ అంటూ.

ఆ పెద్దాయన చిన్న కొడుకు అనుకుంటాను డాక్టర్ గారితో అనడం విన్నాను"సమస్య తీరేది కాదని వైజాగ్లో చెప్పారు సార్.మీ మాట కోసం తీసుకు వచ్చాం. ఏమంటారు?"

"హాస్పిటల్ లో జాయిన్ అయ్యారుగా.కొన్ని రోజులుంచండి



.ప్రయత్నించి చూద్దాం."

" అది కాదు డాక్టర్ గారూ. ఫలితం తెలిసీ పెద్దాయన్ని ఇబ్బంది పెట్టడం దేనికి?"

" అలా అనుకుంటే నువ్వింతదాకా తీసుకురావడం దేనికి? వచ్చి నా అభిప్రాయం అడిగావు కాబట్టి వినడం గౌరవం." విసుక్కున్నారు.

వారు మరి నోరెత్తలేదు. ఖరీదైన మందులు తెప్పించి,దండిగా డబ్బులు కట్టించి ట్రీట్మెంట్ మొదలెట్టారు.

'హమ్మా. డబ్బులు గుంజడానికి ఇది ప్లాన్ అన్నమాట' అనుకున్నాను.' దేవుడు ఇలాంటి వారి చేతిలో ఇలాంటి స్కిల్ ఎందుకు పెడతాడో?' నిట్టూర్చాను.

ఆ తర్వాత ఎవరు ఆయన గురించి నన్నడిగినా నా స్టాక్ డైలాగ్ ఇదీ: "వర్త్ ఉన్నవాడే కానీ డబ్బు పిశాచి.తన పెళ్ళిలో కూడా,కాబోయే భార్య నుండే ఫీజు వసూలు చేసి ఉంటాడు.. పాణిగ్రహణం చేశాను.. నాడి తెలిసిందని"

*** *** ***

ఇప్పుడిలా అప్పారావు గారిని ప్రేమ సమాజం లో బల్ల వేసుకుని,స్టెత్ పట్టుకుని శ్రద్ధగా గోళీలిస్తూ చూడడం అందుకనే నాకు షాకింగ్.మా అబ్బాయి బర్త్ డే సందర్భంగా అక్కడి వృద్ధులకు కొన్ని గిఫ్టులు పంచుదామని వెళ్ళాను.

ఆయన నన్ను చూడలేదు.కొంచెం దూరంలో ఉన్నారు. వాళ్ల స్టాఫ్ లో ఒకాయన ఇటుగా వచ్చి పలకరిస్తే అడిగాను ' ఏమిటీ సడెన్ సర్ప్రైజ్.మీ డాక్టర్ గారు ఇంత తీరిగ్గా సేవ చేస్తున్నారు?' వెటకారం ధ్వనించినట్టుంది.చివాలున చూసి చెప్పాడు "ఆయన గత ఇరవై సంవత్సరాలుగా ప్రతీ ఆదివారం చేస్తున్నది ఇది.ఇదే కాదు ఇక్కడ రెండు హాస్టల్ విద్యార్థులకు అన్ని ఖర్చులూ చూసుకుంటారు.ఇంకా ఎవరికీ తెలియని గుప్తదానాలెన్నో?"

" మరి డబ్బుల దగ్గర అంత కర్కశంగా ఎందుకుంటారు.దయ లేకుండా."

"మీకు అలా అనిపిస్తుంది.ఆయన డబ్బున్న పేషంట్స్ తోనే అలా ఉంటారు.అందరితో కాదు. తీసుకున్న సర్వీస్ కి తగినంత పే చెయ్యాల్సిందే అంటారు.ఆ డబ్బు లో కొంత పేద పేషంట్స్ కి వినియోగిస్తారు.కొంతమందికి తిరిగి మందుల కోసం డబ్బులిచ్చిన ఉదంతాలు కోకొల్లలు.మళ్లీ ఆ విషయం ఎవరికీ తెలియకూడదంటారు.బాధ్యతగా చేసినదాన్ని గొప్పగా చెప్పుకోవడం అవమానం అన్నది ఆయన ఫీలింగు."

ఆ స్టాఫ్ మాటలు నాకంత కన్విన్సింగ్ గా అనిపించలేదు.అలా అయితే ఆరోజు ఆ ముసలాయన ని లాభం లేదని తెలిసీ ఎందుకు ట్రీట్మెంట్ పేరుతో గుంజాలి. అనుమానం అలాగే వుండిపోయింది.ఈయన చెడ్డవాడు కాదన్నది ఎందుకో ఒప్పుకోలేక పోతున్నాను.

డాక్టరు గారు ఫ్రీ అయ్యాక మామూలు మాటలయ్యాక చివరలో ఉండబట్టలేక అదే అడిగాను."ఆరోజు తొంభై ఏళ్ళ వృద్ధుడిని,మరి బతికే అవకాశం లేని వాడిని అలా ట్రీట్మెంట్ పేరుతో హింసించడం తప్పు కదా డాక్టర్ గారూ."

"ఒక డాక్టర్ రోగిని చూసే దృష్టి కోణం మీ కన్నా వేరేలా ఉంటుంది అండి.ఉన్న ప్రాణం నిలపడానికి,అది ఎంతసేపు,ఎన్ని రోజులన్నది ముఖ్యం కాదు.ఎంత వీలైతే అంత చెయ్యాలని ఉంటుంది.అప్పుడు ఆ రోగి ప్రాణం,రోగం తప్పించి ఆయన వయసు,ఆయన వల్ల ఉపయోగం,కష్టం, నష్టం ఏవీ గుర్తుకురావు. ఆయన్ని బతికించాలి.శాయశక్తులా ప్రయత్నించాలి.అంతే. వేస్ట్ అంటూ ఎవరికైనా చికిత్స ని ఆపేవాడు వైద్యవృత్తికి ద్రోహం చేస్తున్నట్టే."

కూల్ గా చెప్పి తన పనిలో తాను మునిగిపోయారాయన.

'మా అబ్బాయిని మీ అంతటివాడు కావాలని దీవించండి' అంటూ భక్తిగా నమస్కరించి సెలవు తీసుకున్నాను.

**సమాప్తం**

**డా. డివిజి శంకరరావు, మాజీ పార్లమెంటు సభ్యులు**
**విజయనగరం**

# ప్రకృతి పచ్చని బాట



ఆధునిక సాంకేతిక మోజులో అనాగరికంగా అడవులను నరుకుతూ, అవసరానికి మించి ప్లాస్టిక్ ను వినియోగిస్తూ, ప్లాస్టిక్ వ్యర్థాలను తగ్గించే పద్ధతులు వాడకపోవడం,చెట్లను పెంచే నైతిక బాధ్యత ను విస్మరించడం మరియు భూగర్భ జలాలు ఇంకిపోవడం వంటి వివిధ కారణాల వల్ల ప్రశాంతతను పంచాల్సిన ప్రకృతి పర్యావరణం కలుషితమయ్యి నేడు సమస్త మానవాళిపై కన్నెర్ర చేసింది కుల, మత,వర్గ, వర్ణ, ప్రాంత,జాతులకు అతీతంగా. అందువల్లనే గ్రీన్ హౌస్ ఎఫెక్ట్, గ్లోబల్ వార్మింగ్, ప్రకృతి వైపరీత్యాలు మరియు వాతావరణంలో అనుకోని పెను మార్పులు,అధిక ఉష్ణోగ్రతలతో వడ గాలులు ఇలాంటివి ఎన్నో నేడు మానవ మనుగడనే ప్రశ్నిస్తున్నాయి.శాసిస్తున్నాయి.

నేడు త్రాగడానికి మంచినీరు,శ్వాసించడానికి ఆక్సిజన్ దొరకని ఆందోళనకర పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతుంది మనం గర్వంగా చెప్పుకునే ప్రపంచం.ఏం సాధించాం?ఎంత పురోగమించాం? ప్రకృతితో పోటీపడుతూ రియల్ ఎస్టేట్ వ్యాపారంతో "ఆరడుగుల నేల"ను మరిచిపోతున్నాం.మనమంతా ఈ అవనిపై అతిథులం అనే శాశ్వత సత్యాన్ని కొందరం గ్రహించలేపోతున్నాం....తెలివి, డబ్బు వుందన్న అహంకార మదంతో..!

భవిష్యత్ తరాలకు బ్రతుకునీయాలంటే, బ్రతుకు వుండాలంటే ప్రపంచ దేశాలు,వాటి ప్రభుత్వాలు,పౌరులు సామాజిక బాధ్యతగా, మానవతావాదంతో ప్రకృతితో స్నేహం చేస్తూ పచ్చదనాన్ని పరిమళించేలా చేయాలి.మనం నాటే చెట్ల ఎదుగుదలే మానవ నాగరికత ప్రగతిగా భావించాలి.చెట్లను నాటినట్లు నటించడం మానేయాలి.ప్లాస్టిక్ వినియోగాన్ని బాగా తగ్గించాలి.జల వనరులను సంరక్షించాలి.అడవులను కాపాడుకోవాలి.సాంకేతికంగా ఎదుగుతూనే పర్యావరణం పరిరక్షణపై ప్రపంచదేశాలు కలిసి పనిచేయాలి.ప్రపంచ పర్యావరణ దినోత్సవం, ధరిత్రీ దినోత్సవం, పర్యావరణ దినోత్సవం వంటి రోజుల్లో ఉపాధ్యాయులు , అధ్యాపకులు, ప్రొఫెసర్లు, సామాజిక సేవకులు, మేధావులు,కవులు, కళాకారులు మరియు తదితరులు పాఠశాల స్థాయి నుంచి విశ్వ విద్యాలయాల స్థాయిలో విద్యాసంస్థల్లో విద్యార్థులకు వివిధ రకాల అవగాహన కార్యక్రమాలు నెలకొల్పి ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా లో ప్రచారం చెయ్యాలి.

ప్రకృతి ప్రాణంతో వుంటేనే మనమంతా జీవంతో వుంటాము.లేదంటే ప్రకృతి ప్రదర్శించే విధ్వంసాన్ని ఆపడం అసాధ్యం."ప్రకృతి మన అవసరాలను మాత్రమే తీరుస్తుంది,మన అంతులేని కోరికలను కాదని" ఏనాడో మన మహాత్ముడు గాంధీజీ చెప్పిన మాటే నేడు ప్రపంచం నడవాల్సిన పచ్చని బాట.

**అరుణ్ కుమార్**
**9394749536**


# చదువు స్వల్పం

# ప్రతిభ అమోఘం



**మానవుడు ధైర్యంగా వేసే ప్రతి అడుగులోనూ ఆటంకాలు, అవహేళనలు, భయపెట్టే విమర్శలే వస్తుంటాయి. విమర్శలు వింటూ కూర్చుంటే లక్ష్యం సాధించడం అసాధ్యం. విమర్శలను వినకుండా ముందుకు సాగినప్పుడే విజయం తథ్యం. మారుతున్న కాలానికి అనుగుణంగా, మానవ శ్రమను తగ్గించడానికి మరియు పనిని సులభతరం చేయడానికి అభివృద్ధి చెందుతున్న శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని కొత్త ఆవిష్కరణలు సృష్టించడం అవసరం. మునుపు చేతితో ఉత్పత్తి చేయడం ద్వారా తక్కువగా ఉండే ఉత్పాదకతను యాంత్రీకరణ ద్వారా పెంచేందుకు అవిశ్రాంత కృషి చేసిన ఆవిష్కర్తలకు అభినందనలు. యంత్రాలను తయారు చేయడానికి విద్య మాత్రమే కాదు, యంత్రం యొక్క పనిలో నైపుణ్యం కూడా అవసరం. అయితే ఇప్పటి వరకు వెలుగులోకి వచ్చిన ఆవిష్కర్తలలో ఉన్నత విద్యావంతుల కంటే సామాన్యులే ఎక్కువగా ఉండటం వారి కళాత్మక ప్రతిభకు నిదర్శనం.**





మనిషి ఏదైనా సాధించాలంటే కావాల్సింది పట్టుసడలని ప్రయత్నం, సాధించాలనే తపన ఉంటే ఏదైనా సాధ్యమే. మనం ఏదైనా పనిని మొదట ప్రారంభించినప్పుడు ఎదుటివారి నుంచి సహాయ సహకారాలు పొందడం కంటే అవహేళనలు, అవరోధాలు ఎక్కువ ఎదుర్కొంటాము. అవరోధాలకు భయపడి వెనుతిరిగితే లక్ష్యం చేరడం అసాధ్యం. అవరోధాలనే అవకాశాలుగా మలచుకొని లక్ష్య సాధన కొరకు ముందుకు సాగిన వారు మాత్రమే విజయం సాధిస్తారు. ఎన్నో అడ్డంకులను ఎదుర్కొని చేనేత కార్మికులకు అవసరమైన మాన్యువల్ ప్రయత్నాన్ని 7 సంవత్సరాల పాటు కష్టపడి "లక్ష్మీ ఆసు" యంత్రాన్ని కనిపెట్టిన గొప్ప స్ఫూర్తిదాయక వ్యక్తి "చింతకింది మల్లేశం'
అతను కనిపెట్టిన "లక్ష్మీ ఆసు" యంత్రం అతనికి జాతీయ స్థాయిలో ఖ్యాతిని తెచ్చి పెట్టింది అంతేకాకుండా ఫోర్బ్స్ జాబితాలో మల్లేశంకు చోటు దక్కింది. లక్ష్మి ఆసు యంత్రం ఆసియాలోనే అత్యుత్తమమైనది అని  అమెరికాకు చెందిన పాట్ లాబ్స్ కొనియాడడం గర్వించదగ్గ విషయం. అతని అద్వితీయమైన ఆవిష్కరణకు గుర్తింపుగా భారతదేశం ఆయనను నాలుగో అత్యున్నత పౌర పురస్కారం 'పద్మశ్రీ' తో సత్కరించింది.

రెక్కాడితే కానీ డొక్కాడని నిరుపేద చేనేత కుటుంబానికి చెందిన చింతకింది మల్లేశం స్వగ్రామం యాదాద్రి జిల్లా, ఆలేరు మండలంలోని మారుమూల పల్లె షారాజీపేట. తండ్రి లక్ష్మి నారాయణ,  తల్లి లక్ష్మి ఇద్దరు చేనేత కార్మికులే, రోజు అంత కష్టపడితే గాని కడుపునిండని పరిస్థితి వారిది. తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని చూడలేక మల్లేశం ఆర్థిక ఇబ్బందుల కారణంగా 6వ తరగతి లోనే చదువు ఆపేశాడు. చేనేత వృత్తి పై ఆధారపడి జీవిస్తున్న తల్లిదండ్రులకు చేదోడు వాదోడుగా ఉంటూ ఒకవైపు మగ్గం పని చేస్తూనే చదువుపై ఆసక్తితో ప్రైవేటుగా 7వ తరగతి చదివి పాసైనారు, తోటి స్నేహితులందరూ చదువుకుంటున్నారు తాను మాత్రం మగ్గం పని చేస్తున్నాను రాబోవు కాలంలో కనీసం 10వ తరగతి చదవని వారికి సరైన ఉపాధి అవకాశాలు ఉండవు అనే ఉద్దేశంతో 10వ తరగతి కూడా ప్రైవేటుగా చదివి పాసయ్యాడు. తండ్రి చీరలు నేస్తూ కొడుకును కూడా చీరలు నేయడంలో నిపుణుడిని చేశారు. తల్లి చీర నేయడానికి సరిపడా దారాన్ని ఆసు పోసి వారికి అందించేది. ఒక చీరకు ఆసు పోయడానికి దారాన్ని పిన్నుల చుట్టూ 9 వేల సార్లు కండెల చుట్టూ తిప్పాలి.

(మిగతా 8వ పేజీలో)

(7వపేజీ తరువాయి)



ఇలా రోజుకు 18 వేల సార్లు అంటే సుమారు 25 కి.మీ దారాన్ని కండెల చుట్టూ తిప్పితే గాని రెండు చీరలు తయారుకావు. ఎంతో శ్రమ తో కూడుకున్నది చేనేత పని. రోజు కండెల చుట్టూ దారాన్ని తిప్పడం వలన చేతులు లాగుతూ భుజం నొప్పితో బాధపడుతుండేది. అమ్మ పడుతున్న కష్టాన్ని చూడలేక అమ్మ శ్రమను తగ్గించడానికి ఏదైనా యంత్రాన్ని కనిపెట్టాలనే ఆలోచన వచ్చింది. తన ఆలోచన ఆచరణలో పెట్టేందుకు తల్లితో కలిసి కూర్చుని ఆమె చేస్తున్న పనిని గమనించి ఆ పనిని ఐదు భాగాలుగా విభజించి ప్రణాళిక సిద్ధం చేసుకున్నాడు.తన ఆలోచన ఇరుగుపొరుగు వారితో పంచుకున్నాడు. అందరూ మల్లేశం ను నిరుత్సాహపరిచారు కానీ ఎవరూ ప్రోత్సహించలేదు కానీ అతను తన ఆశయాన్ని నెరవేర్చుకోవడానికి చాలాసార్లు ప్రయత్నించారు మరియు విఫలమయ్యాడు మరియు కొంత డబ్బు కోల్పోయాడు. అయితే, ప్రతి రోజూ అదే పని గురించి ఆలోచన. ఎన్ని ప్రయత్నాలు చేసినా విజయం సాధించలేకపోయారు. వారి నుంచి విమర్శలు రావడం వంటి ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నాడు. అయినా సరే ఆ పనిని వదలక పోవడం వల్ల మల్లేశం కి పెళ్లి చేస్తే నైనా ఆ పనిని మరచి వేరే పని చేసి బతుకుతాడు అని భావించి అతనికి పెళ్లి చేశారు. పెళ్ళైన కొంత కాలం వరకు ఆ పని జోలికి వెళ్లకుండా మగ్గం పని చేశారు. కొంతకాలం తర్వాత మధ్యలో ఆగిపోయిన పనిపై మళ్లీ ఆలోచన వచ్చింది. తన ఆలోచన భార్యకు చెప్పి, తన వద్ద ఉన్న కొంత డబ్బుతో మళ్లీ ప్రయత్నాలు ప్రారంభించారు. అయితే, అతను విజయం సాధించలేకపోయారు మరియు అతను తన భార్య నుండి తీసుకున్న డబ్బు పోగొట్టుకున్నాడు. తల్లిదండ్రులు, ఇరుగుపొరుగు వారు తీవ్రంగా విమర్శిస్తుండగా.. ఇక్కడ అప్పులు తీర్చడం కష్టమని భావించి హైదరాబాద్ వచ్చి ఎలక్ట్రీషియన్ దగ్గర ఉద్యోగంలో చేరాడు. అతను ఎలక్ట్రికల్ మోటార్స్ గురించి కొంత పరిజ్ఞానాన్ని పెంచుకున్నాడు. తాను తయారు చేయాలనుకున్న యంత్రానికి



కావాల్సిన టెక్నాలజీని వెతుకుతుండగా బాలానగర్ లోని ఓ ఎలక్ట్రికల్ కంపెనీ లో తనకు కావాల్సిన టెక్నాలజీ దొరికింది. వెంటనే తాను తయారు చేసిన యంత్రానికి సాంకేతికతను అమర్చేందుకు ప్రయత్నించి, అనుకున్నట్లుగానే విజయం సాధించాడు. అనంతరం తాను తయారు చేసిన యంత్రాన్ని పరీక్షించమని కొందరిని అడగగా, పరీక్షిస్తే ముడిసరుకు వృధా అవుతుందని చెప్పారు. అయితే తాము విజయం సాధిస్తామని పట్టుబట్టి.. ముడిసరుకు వృధా అయితే చెల్లిస్తామని చెప్పి యంత్రాన్ని పరీక్షించారు. అద్భుతంగా పనిచేస్తుంది అని వారు చెప్పడంతో తన 7 ఏళ్ల శ్రమ ఫలించిందని సంతోషం వ్యక్తం చేశారు. చాలా ఏళ్ల తర్వాత చేనేత శ్రామికుల శ్రమను తగ్గించేందుకు సరైన యంత్రాన్ని కనుగొన్నందుకు మల్లేశం ను చేనేత కార్మికులు, జిల్లా నాయకులు అభినందించారు. అతని యంత్రాన్ని పరీక్షించిన కొందరు ఇలాంటి యంత్రాన్ని తమకు కూడా తయారు చేయమని అడిగారు మరియు చాలా యంత్రాలను కొనుగోలు చేశారు. అయితే మొదట్లో ఆసు యంత్రాన్ని పూర్తిగా స్టీల్ తో తయారు చేయబడినందున యంత్రం ధర 13000 మాత్రమే అయ్యేది. అనూహ్యంగా 2005లో స్టీలు రేటు పెరగడంతో యంత్రం ఖరీదు 26000 కు చేరుకోగా అంత డబ్బుతో ఎవరికైనా యంత్రం కొనడం కష్టమని తెలిసి మల్లేశం ఆందోళన చెందాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఒకరోజు అనుకోకుండా ఒక స్నేహితుడు అతనికి మంచి సలహా ఇచ్చారు. స్టీల్ తో తయారు చేస్తే ఎక్కువ ఖర్చవుతుందని, అదే యంత్రాన్ని విద్యుత్ సహాయంతో తయారు చేస్తే ఖర్చు తగ్గుతుందని సూచిస్తున్నారు. తర్వాత ఎలక్ట్రికల్ వర్క్ లో ప్రావీణ్యం సంపాదించేందుకు ఎలక్ట్రికల్ సంబంధిత పుస్తకాలతో పాటు ఇంగ్లీష్ డిక్షనరీ కూడా కొన్నాడు. ప్రతి రోజు ఒక్కో పాఠాన్ని డిక్షనరీ సహాయంతో అర్థం చేసుకుని కష్టపడి తనకు కావాల్సిన యంత్రాన్ని తయారు చేసి రెండేళ్ల తర్వాత స్టీల్ మెషీన్ ధర రూ.13000 కి తయారు చేసి ఎలక్ట్రికల్ ఆసు యంత్రాన్ని తీసుకొచ్చేందుకు కృషి చేశాడు. అతి తక్కువ సమయంలోనే 750 మిషన్లు అమ్మి సరికొత్త రికార్డు సృష్టించాడు. ఆ తర్వాత 2009 లో మనిషి కంటే ఎక్కువ పని చేసే విధంగా మరియు కొత్త డిజైన్ లు నేయడానికి ఇంకా ఏమి చేస్తే బాగుంటుందనే ఆలోచన కలిగింది. తన మదిలో వచ్చిన ఆలోచన మైక్రో కంట్రోలర్ సిస్టమ్ ద్వారానే సాధ్యమవుతుందని గ్రహించాడు. ఆ తర్వాత మైక్రో కంట్రోలర్ సిస్టమ్ అంటే ఏమిటో కూడా తెలియదు కానీ నేర్చుకోవాలనే పట్టుదలతో మళ్లీ పుస్తకాలు కొనుక్కుని అన్నీ అర్థం చేసుకుని తన లక్ష్యాన్ని చేరుకున్నారు. అసాధ్యమైన దాన్ని చేయడానికి తీవ్రంగా ప్రయత్నించి, సాధ్యమని నిరూపించాడు. ఆర్థిక పరిస్థితుల కారణంగా ఆరో తరగతితోనే చదువు మానేసిన మల్లేశం. తీవ్ర ఏకాగ్రతతో మైక్రో కంట్రోలర్ సిస్టమ్ కోడింగ్ రాయడం కూడా నేర్చుకున్నాడు. ఇది ప్రపంచం గర్వించదగ్గ విషయం. తల్లి కష్టం మల్లేశం ను కుదిపేసింది. ఆ ఆవేదనే ఆసు యంత్రం ఆవిష్కరణకు ఆయనలో ప్రేరణ కలిగించింది. అందుకే ఆ యంత్రానికి తన అమ్మ పేరు పెట్టారు.

మొదట్లో విమర్శలు చేసిన తల్లిదండ్రులు సైతం గర్వించదగ్గ ఆవిష్కరణ చేశారు.

చేనేత కార్మికులకు సాంకేతిక సహకారం అందించిన చింతకింది మల్లేశం కు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ప్రకటించింది.

అవార్డులు:

2009లో భారత రాష్ట్రపతి చే

2011 లో ఈ యంత్రానికి పేటెంట్ హక్కులు లభించాయి.

2011 లో ఫోర్బ్స్ జాబితాలో మల్లేశం పేరు చేరింది.

2017 లో దేశంలోని అత్యున్నత పౌర పురస్కారాలలో ఒకటైన పద్మశ్రీ అవార్డు అందుకున్నారు.

ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా అమేజింగ్ ఇండియన్స్ అవార్డులు మరియు బెస్ట్ ఇన్నోవేషన్ అవార్డు కూడా అందుకున్నారు.

ఈ యంత్రాన్ని ది నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ (%చీ×ఖీ%) భారతదేశం ద్వారా అత్యుత్తమ గ్రాస్‌రూట్ ఇన్నోవేషన్‌గా గుర్తించింది మరియు మల్లేశం ను 2009లో భారత రాష్ట్రపతి సత్కరించారు.

ప్రేరణ :

2019లో రాజ్ రాచకొండ దర్శకత్వం వహించిన తెలుగు సినిమా “మల్లేశం” చింతకింది మల్లేశం జీవిత కథ ఆధారంగా రూపొందించబడింది.

పట్టుదల వదలకుండా చేసే ప్రయత్నం చివరకు విజయాన్ని చేకూరుస్తుంది.

**కోట దామోదర్**
**9391480475**



## సినిమా రివ్యూ

వరలక్ష్మీ శరత్ కుమార్ నటనలో విలనిజం తెలుగులో సూపర్ హిట్. 'క్రాక్', 'యశోద', 'వీర సింహా రెడ్డి', 'కోట బొమ్మాళీ పీఎస్'లో విలన్ రోల్స్ చేసి విజయాలు అందుకున్నారు. 'హనుమాన్'లో హీరోకి అక్కగా పాన్ ఇండియా సక్సెస్ కొట్టారు. బట్, ఫర్ ఏ ఛేంజ్... తెలుగులో తొలిసారి వరలక్ష్మీ శరత్ కుమార్ ఫిమేల్ ఓరియెంటెడ్ ఫిల్మ్ 'శబరి' చేశారు. మహర్షి కూండ్ల సమర్పణలో మహా మూవీస్ పతాకంపై మహేంద్రనాథ్ కూండ్ల ప్రొడ్యూస్ చిత్రమిది. దర్శకుడిగా అనిల్ కాట్జ్ మొదటి సినిమా. తెలుగుతో పాటు తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో విడుదల చేశారు. ఈ సైకలాజికల్ థ్రిల్లర్ ఫిల్మ్ ఎలా ఉందో రివ్యూలో చూడండి.



**కథ :**
ఇంట్లో పెద్దలను ఎదిరించి మరీ ప్రేమించి పెళ్లి చేసుకున్న అరవింద్ (గణేష్ వెంకట్రామన్)ను వదిలేసి... కుమార్తె రియా (బేబీ నివేక్ష)తో కలిసి సంజూ అలియాస్ సంజన (వరలక్ష్మీ శరత్ కుమార్) విశాఖ వస్తుంది. ఉద్యోగ ప్రయత్నాల్లో మొదలు పెడుతుంది. గతంలో అద్దెకు ఉన్న ఇంటికి వెళ్లినప్పుడు... మానసిక వికలాంగుల ఆశ్రమం నుంచి తప్పించుకున్న సూర్య (మైమ్ గోపీ) తన కోసం, తన కుమార్తె కోసం వెతుకుతున్నాడని సంజనకు తెలుస్తుంది.
సూర్య నేపథ్యం ఏమిటి? సంజన, ఆమె కుమార్తె కోసం అతనెందుకు వచ్చాడు? పోలీసు రికార్డుల్లో మరణించిన సూర్య ఎలా బతికొచ్చాడు? ముంబైలో భర్తను వదిలేసి సంజన విశాఖ ఎందుకు వచ్చింది? వాళ్లిద్దరి మధ్య గొడవలు ఏమిటి? కుమార్తెను సూర్య నుంచి ఎలా కాపాడుకుంది? ఆమెకు క్లాస్ మేట్ రాహుల్ (శశాంక్) ఏ విధమైన సాయం చేశాడు? చివరకు ఏమైంది? అనేది సినిమా చూసి తెలుసుకోవాలి.

**విశ్లేషణ :**
వరలక్ష్మీ శరత్ కుమార్ ఫస్ట్ టైమ్ తెలుగులో ఫిమేల్ ఓరియెంటెడ్ మూవీ చేయడం, మదర్ అండ్ డాటర్ ఎమోషన్ మూవీ కావడంతో 'శబరి' ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. మరి, సినిమా ఎలా ఉంది? అనేది చూస్తే... సైకలాజికల్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన సినిమా 'శబరి'. అయితే... ఆ థ్రిల్ ఫ్యాక్టర్ ప్రీ ఇంటర్వెల్ వరకు ప్రారంభం కాలేదు. సిటీలో ఓ మెంటల్ ఆశ్రమం నుంచి ఒక వ్యక్తి తప్పించుకోవడం, ఇద్దరిని చంపి తల్లీ కుమార్తె కోసం మొదలుపెట్టే అన్వేషణతో సినిమాను ఆసక్తిగా ప్రారంభించాడు దర్శకుడు అనిల్ కాట్జ్. తర్వాత వరలక్ష్మితో మైమ్ గోపి ఫేస్ టు ఫేస్ సీన్స్, థ్రిల్ ఫ్యాక్టర్ కోసం ప్రీ ఇంటర్వెల్ వరకు వెయిట్ చేసేలా చేశాడు. అందువల్ల, అప్పటి వరకు సినిమా నిదానంగా ముందుకు వెళుతుంది.
వరలక్ష్మీ క్యారెక్టర్ బాల్యం, తల్లితో అనుబంధం... సవతి తల్లితో గొడవ, ప్రేమించి పెళ్లి చేసుకున్న భర్తకు దూరం కావడానికి కారణం... ప్రీ ఇంటర్వెల్ వరకు థ్రిల్ కంటే ఎమోషనల్ డ్రామా ఎక్కువ నడిచింది. పరుగులు పెట్టాల్సిన కథనం చాలా నిదానంగా ముందుకు సాగింది. దాంతో మెరుపులు ఏం లేవు. ఇంటర్వెల్ ముందు ఒక్కసారిగా కథలో వేగం మొదలైంది. ఆ తర్వాత మళ్లీ కాస్త నెమ్మదించినా చివరకు పరుగులు పెట్టింది. మధ్యలో 'వన్ నేనొక్కడినే' గుర్తుకొస్తుంది. లాజిక్స్ విషయంలో దర్శకుడు సినిమాటిక్ లిబర్టీ తీసుకున్నాడు. గోపీసుందర్ పాటలు కథతో పాటు ఫ్లోలో వెళ్లాయి. మళ్లీ వినేలా, గుర్తుంచుకునేలా లేవు. థ్రిల్లర్ సన్నివేశాలకు నేపథ్య సంగీతం చక్కగా చేశారు. ఈ మూవీ నిడివి తక్కువే. ఇంకాస్త ట్రిమ్ చేయవచ్చు. ఛాయాగ్రహణం, నిర్మాణ విలువలు పర్వాలేదు.

**నటీనటులు**
'శబరి'లో సంజన క్యారెక్టర్ నటిగా వరలక్ష్మి శరత్ కుమార్ ప్రయాణంలో డిఫరెంట్ అని చెప్పాలి. విలనిజం చూపిస్తూ పవర్ ఫుల్ క్యారెక్టర్స్ చేసిన ఆమె... సాధారణ మహిళగా డిఫరెంట్ ఎమోషన్స్ చూపించారు. మైమ్ గోపి రూపమే సన్నివేశాలకు కావాల్సిన ఫియర్ ఫ్యాక్టర్ తీసుకొచ్చింది. వరలక్ష్మి జోడీగా గణేష్ వెంకట్రామన్ తన నటనలో డ్యూయల్ షేడ్ చూపించారు. వరలక్ష్మికి సాయం చేసే వ్యక్తిగా పాత్రకు తగ్గట్టు శశాంక్ నటించారు. సునైనా, భద్రమ్ ఉన్నప్పటికీ కామెడీ వర్కవుట్ కాలేదు. ఆశ్రిత వేముగంటి ఓ ప్రధాన పాత్ర చేశారు.

**చివరిగా**
శబరి... తెలుగులో వస్తున్న సినిమాలతో కంపేర్ చేస్తే ఒక డిఫరెంట్ సైకలాజికల్ థ్రిల్లర్! ఎమోషనల్ టచ్ ఉన్న కాన్సెప్ట్! అయితే... ఫస్టాఫ్ స్లోగా వెళుతుంది. ఆ తర్వాత డిఫరెంట్ టర్న్స్ తీసుకుంటూ ముందుకు వెళుతుంది. ఎటువంటి అంచనాలు పెట్టుకోకుండా థియేటర్లకు వెళ్ళండి. కొత్త వరలక్ష్మిని చూడవచ్చు.

---

బాలీవుడ్‌లో ఇటీవల విడుదల అయిన సినిమాల్లో 'లాపతా లేడీస్' విమర్శకుల ప్రశంసలతో పాటు బాక్సాఫీస్ దగ్గర మంచి వసూళ్లు కూడా సాధించింది. కిరణ్ రావు దర్శకత్వం వహించిన ఈ సినిమా నెట్‌ఫ్లిక్స్ ఓటీటీలో విడుదల అయింది. మరి ఈ సినిమా ఎలా ఉంది?



**కథ :** 2001 సంవత్సరంలో నిర్మల్ ప్రదేశ్ అనే కాల్పనిక గ్రామంలో జరిగే కథ ఇది. దీపక్ (స్పర్శ్ శ్రీవాస్తవ్) అనే రైతు కొత్తగా పెళ్లి చేసుకుని తన భార్య ఫూల్ (నితాన్షి గోయల్)తో ఊరికి బయలుదేరతాడు. అయితే వారు ఎక్కిన రైలులో చాలా మంది జనం ఉంటారు. వీరిలాగే కొత్తగా పెళ్లయిన వారు కూడా చాలా మంది అదే రైలు ఎక్కుతారు. రైలులో కొత్తగా పెళ్లి అయిన జంటల్లో పెళ్లి కూతుళ్లు అందరూ ఒకే తరహాలో బట్టలు వేసుకుని ఉంటారు. వాళ్ల ముఖాలు కూడా పూర్తిగా కవర్ అయి ఉంటాయి. రైల్లో దీపక్ నిద్రపోయి దిగాల్సిన స్టేషన్ వచ్చినప్పుడు పక్కన ఉన్న అమ్మాయితో పాటు దిగేస్తాడు. ఇంటికి వచ్చాక కానీ దీపక్‌తో పాటు దిగింది ఫూల్ కాదని, జయ (ప్రతిభ రంటా) అని తెలుస్తుంది. ఆ తర్వాత ఏం జరిగింది? జయ ఎవరు? దీపక్, ఫూల్ మళ్లీ కలిశారా అన్నది తెలియాలంటే 'లాపతా లేడీస్' చూడాల్సిందే.

**విశ్లేషణ :** కథ, కథనం సరిగ్గా ఉంటే క్యాస్టింగ్, బడ్జెట్, స్కేల్‌తో సంబంధం లేకుండా సినిమాను ఆడియన్స్ సక్సెస్ చేస్తారనడానికి 'లాపతా లేడీస్' బెస్ట్ ఎగ్జాంపుల్. రెండు గంటల నాలుగు నిమిషాల నిడివి ఉన్న ఈ సినిమా మొదటి 10 నిమిషాల నుంచే పూర్తిగా కథలోకి వెళ్లిపోతారు. కథలో చాలా సీరియస్ సమస్యను చాలా ఎంటర్‌టైనింగ్‌గా చెప్పారు. సినిమా చూస్తున్నంత సేపు ప్రేక్షకుల ముఖం మీద చిరునవ్వు అలానే ఉంటుంది.

ఈ సినిమాలో అన్ని పాత్రలు కీలకంగా ఉంటాయి. స్పర్శ్ శ్రీవాస్తవ్ చేసిన దీపక్ పాత్ర నుంచి రవి కిషన్ చేసిన పోలీసు పాత్ర వరకు అన్ని పాత్రలకూ సమానమైన ప్రాధాన్యతను అందించారు. వీరి కామెడీ టైమింగ్ కూడా అద్భుతంగా ఉంటుంది. దూబే జీ పాత్రలో దుర్గేష్ కుమార్ ప్రత్యేకమైన టైమింగ్‌తో అలరిస్తారు.

కిరణ్ రావు ఈ సినిమాను అద్భుతంగా తెరకెక్కించారు. ఈ సినిమాలో ప్రొడక్షన్ డిజైన్ నుంచి సెట్స్ వరకు అన్నిట్లో కిరణ్ రావు హార్డ్ వర్క్ కనిపిస్తుంది. 11 సంవత్సరాల తర్వాత సినిమా తీసినా స్ట్రాంగ్ కమ్‌బ్యాక్ ఇచ్చారు. 'లాపతా లేడీస్' సినిమాలో ప్రతి ఫ్రేమ్‌లోనూ కిరణ్ రావు తీసుకున్న కేర్ కనిపిస్తుంది. మంచి క్వాలిటీ ఎంటర్‌టైన్‌మెంట్‌ను ఈ సినిమా ద్వారా అందించారు. రామ్ సంపత్ సంగీతం సినిమాకు మరో హైలెట్. ముఖ్యంగా బ్యాక్‌గ్రౌండ్ సాంగ్స్ అయితే సిట్యుయేషన్స్‌కు పర్‌ఫెక్ట్‌గా సింక్ అయింది. ముఖ్యంగా సాంగ్స్ కూడా అద్భుతంగా కుదిరాయి.

**ఇక నటీనటుల విషయానికి వస్తే...** లీడ్ యాక్టర్స్ ముగ్గురూ అద్భుతమైన నటన కనపరిచారు. ఫూల్ పాత్రలో నితాన్షి గోయల్ చూపించిన అమాయకత్వం మనసులు గెలుచుకుంటుంది. జయ పాత్రలో ప్రతిభ కూడా అద్భుతంగా నటించారు. దీపక్ ఇప్పటికే 'జంతారా' సిరీస్‌తో ఆడియన్స్‌ను అలరించారు. ఈ సినిమాలో ప్రత్యేకమైన బాడీ లాంగ్వేజ్, డైలాగ్ డెలివరీతో అందరినీ ఆకట్టుకున్నారు.

**ఓవరాల్‌గా చెప్పాలంటే...** ఎంటర్‌టైన్‌మెంట్‌ను ఎక్స్‌పెక్ట్ చేస్తే 'లాపతా లేడీస్' కచ్చితంగా చూడాల్సిందే. ఎలాగో ఓటీటీలోనే అందుబాటులో ఉంది కాబట్టి ఇంట్లో ఖాళీగా ఉన్నప్పుడు దీనికి ఒక రెండు గంటల టైమ్ ఇవ్వవచ్చు.

## సినిమా రివ్యూ



హారర్ కామెడీ సినిమాలకు సౌత్ ఇండియాలో సపరేట్ ఫ్యాన్ బేస్ ఉంది. తెలుగులో 'ప్రేమ కథా చిత్రం'తో పాటు పలు సినిమాలు హిట్టయినా... 'కాంచన' సిరీస్‌తో రాఘవా లారెన్స్ బ్లాక్ బస్టర్ వసూళ్లు సాధించినా... రీజన్ ఆ ఫ్యాన్ బేస్. హారర్ కామెడీ ఫార్ములాతో తమిళంలో కోట్లు వసూళ్లు సాధించిన మరో దర్శకుడు, హీరో సుందర్ సి. ఆయన తీసిన 'అరణ్మణై'కు ఫ్రాంచైజీకి మంచి ఆదరణ లభించింది. ఇప్పుడు 'అరణ్మణై 4' తీశారు. తెలుగులో 'బాక్'గా విడుదలైన ఈ సినిమా ఎలా ఉందంటే?

**కథ :** శివశంకర్ (సుందర్ సి) లాయర్. అతడికి చెల్లెలు శ్రీనిధి (తమన్నా) అంటే ప్రాణం. అయితే... ప్రేమ వివాహం చేసుకున్న కారణంగా ఆమెను కుటుంబం దూరం పెడుతుంది. కొన్నాళ్లకు చెల్లెలితో పాటు బావ ఆత్మహత్య చేసుకున్నారని తెలిసి అత్తయ్య (కోవై సరళ)తో కలిసి వెళతాడు శివ శంకర్. ఆ ఊరిలో పదేళ్లకు ఒకసారి జరిగే తిరునాళ్ల సమయంలో (జూన్ 15న) జన్మించిన వ్యక్తులను 'బాక్' అనే క్షుద్ర శక్తి చంపడానికి ప్రయత్నిస్తుందని అతడు తెలుసుకుంటాడు. తన మేనకోడలు పుట్టిన తేదీ సైతం అదేనని తెలుస్తుంది. ఉత్తరాదిలో క్షుద్ర శక్తి దక్షిణాదిలో గ్రామానికి ఎందుకు వచ్చింది? 'బాక్' నుంచి ప్రజలను కాపాడాలని వచ్చిన స్వామి జీ (కెజియఫ్ రామచంద్ర రాజు) ఏం చేశారు? ఆత్మగా మారిన శ్రీనిధి తన కూతురు, కొడుకును కాపాడుకోవడం కోసం ఏం చేసింది? మేనకోడల్ని కాపాడుకోవడానికి శివ శంకర్ ఏం చేశాడు? చివరకు ఆ 'బాక్' ఏమైంది? ఊరిలో అమ్మవారు ఏం చేసింది? అనేది సినిమా చూసి తెలుసుకోవాలి.

**విశ్లేషణ :** హారర్ కామెడీ సినిమాల్లో ఫార్ములా ఒక్కటే ఉంటుంది. అనగనగా ఓ దెయ్యం, దాన్నుంచి ప్రాణాలు కాపాడుకోవడం, ఆ ఆత్మల చేతిలో కమెడియన్లు దెబ్బలు తింటుంటే నవ్వుకోవడం, క్షుద్ర శక్తి వర్సెస్ దైవ శక్తి... ఈ ఫార్ములా కథతో కమర్షియల్ ప్యాకేజీ సినిమా తీయడం అంత సులువు కాదు. 'అరణ్మణై' అంటూ మూడుసార్లు వసూళ్లు కొల్లగొట్టిన సుందర్ సి, మరోసారి ఆ ఫార్ములాతో హిట్ అందుకుంటారా? లేదా? అనేది చూస్తే...హారర్ కామెడీ సినిమాల్లో లాజిక్స్ కంటే మేజిక్ వర్కవుట్ కావడం ముఖ్యం. సుందర్ సి కొన్ని సన్నివేశాల్లో ఆ మేజిక్ వర్కవుట్ చేశారు. హారర్ సీన్లు, క్షుద్ర శక్తి / ఆత్మ వచ్చే సన్నివేశాలను ప్రేక్షకుల్లో ఉత్కంఠ కలిగించేలా తీశారు. ముఖ్యంగా పతాక సన్నివేశాల్లో! తిరునాళ్ల నేపథ్యంలో వచ్చే పాట గానీ, ఆ తర్వాత క్షుద్ర శక్తిని దైవ శక్తి అంతం చేసే సన్నివేశం గానీ మాస్ జనాల్ని మెప్పిస్తాయి.

క్షుద్ర శక్తి / ఆత్మ సన్నివేశాల్లో థ్రిల్స్ ఇవ్వడంలో వర్కవుట్ అయిన సుందర్ సి కమర్షియల్ టేకింగ్ / ఆ మేజిక్... కామెడీ, ఎమోషనల్ సీన్లలో వర్కవుట్ కాలేదు. తెలుగు ప్రేక్షకుల కోసం 'వెన్నెల' కిశోర్ / శ్రీనివాస రెడ్డితో సపరేట్ సీన్లు తీశారు. తమిళంలో యోగిబాబు, వీటీవీ గణేష్ చేసిన ట్రాక్ ఇక్కడ రీషూట్ చేశారు. దాంతో పాటు కోవై సరళ తనకు లైన్ వేస్తుందని ఓ సీనియర్ నటుడు చేసే కామెడీలో అరవ అతి ఎక్కువైంది. ఆ తమిళ మాస్ కామెడీని అందరూ ఎంజాయ్ చేయలేరు.

**సాంకేతికంగా**
కమర్షియల్ ప్యాకేజీతో కూడిన కథతో 'బాక్' తీశారు సుందర్ సి. సిస్టర్ సెంటిమెంట్ కొత్త కాదు. వందల సినిమాల్లో ప్రేక్షకులు చూసిందే. అయితే కథతో పాటు ఫ్లోలో ఆ సీన్లు తీసుకు వెళ్లారు. కామెడీ విషయంలో తెలుగు కోసం స్పెషల్ కేర్ తీసుకుని ఉంటే బావుండేది. టెక్నికల్ పరంగా సినిమా ఉన్నత స్థాయిలో ఉంది. కెమెరా వర్క్, రీ రికార్డింగ్, ప్రొడక్షన్ వేల్యూస్... బావున్నాయి.

**నటీనటులు** తమన్నాను ఎక్కువ శాతం గ్లామరస్ క్యారెక్టర్లలో చూసిన ప్రేక్షకులకు... 'బాక్' కొత్త మిల్కీ బ్యూటీని చూపిస్తుంది. తన పిల్లలను కాపాడుకోవడానికి ప్రయత్నించే తల్లి / ఆత్మగా ఆ పాత్రకు న్యాయం చేశారు. సుందర్ సి ఎప్పటిలా నటించారు. డీసెంట్ పెర్ఫార్మన్స్ ఇచ్చారు. కథతో పాటు రాశీ ఖన్నా పాత్ర ప్రయాణిస్తుంది. నటిగా ఆమెకు సవాల్ విసిరే సీన్లు లేవు. ఆ పాత్రకు తగ్గట్టు హుందాగా నటించారు. కొంత విరామం తర్వాత కోవై సరళను చూపించిన చిత్రమిది. జయప్రకాశ్ సహా తెలుగు ప్రేక్షకులు తెలిసిన కొందరు తమిళ నటులు ఉన్నారు. 'కెజియఫ్' తర్వాత రామచంద్ర రాజు కథలో అంత వెయిటేజ్ ఉన్న క్యారెక్టర్ చేసింది ఈ సినిమాలోనే. పతాక సన్నివేశంలో వచ్చే పాటలో సీనియర్ హీరోయిన్లు సిమ్రాన్, ఖుష్బూ కనిపించారు. ఎండ్ టైటిల్స్ వచ్చే పాటలో తమన్నా, రాశీ ఖన్నా గ్లామర్ ట్రీట్ ఇచ్చారు.

**చివరిగా**
బాక్... కమర్షియల్ ఫార్ములా కథతో రూపొందిన రొటీన్ హారర్ కామెడీ. ఆ కామెడీలో తమిళ అతిని తెలుగు ప్రేక్షకులందరూ ఎంజాయ్ చేయలేరు. సినిమాలో కొన్ని థ్రిల్స్ ఉన్నాయి. రూరల్ మాస్ ఆడియన్స్ మెచ్చే క్లైమాక్స్ ఉందంతే! 'అరణ్మణై' ఫ్రాంచైజీ అభిమానుల కోసమే ఈ 'బాక్'.

---



అల్లరి నరేష్ కథానాయకుడిగా నటించిన కొత్త సినిమా 'ఆ ఒక్కటీ అడక్కు'. ఫరియా అబ్దుల్లా హీరోయిన్. బ్యాక్ టు బ్యాక్ సీరియస్ సినిమాలతో హిట్స్ అందుకున్న నరేష్... వాటికి ముందు తనకు ఎక్కువ విజయాలు అందించిన కామెడీ జానర్ సినిమా చేయడంతో ప్రేక్షకుల చూపు పడింది. మరి, ఈ సినిమా ఎలా ఉందో రివ్యూలో చూడండి.

**కథ :**
గణ అలియాస్ గణపతి (అల్లరి నరేష్) సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు ఉద్యోగి. తన కంటే ముందు తమ్ముడు (విరూపాక్ష ఫేమ్ రవికృష్ణ)కి, మేనమామ కూతురు దేవి (జేమీ లివర్)కి పెళ్లి చేస్తాడు. వయసు ఎక్కువ కావడంతో పాటు పెళ్లైన తమ్ముడు ఉండటంతో అతడికి పిల్లను ఇవ్వడానికి అమ్మాయి తల్లిదండ్రులు ఎవరూ ముందుకు రారు. పెళ్లి సంబంధాలు చూడటంలో హాఫ్ సెంచరీ కంప్లీట్ చేస్తాడు. ఆ తర్వాత మ్యాట్రిమోనీ సైట్ ద్వారా పరిచయమైన సిద్ధి (ఫరియా అబ్దుల్లా)తో ప్రేమలో పడతాడు. అయితే... 'నేను మీకు కరెక్ట్ కాదు' అని చెప్పి సున్నితంగా తిరస్కరిస్తుంది ఆ అమ్మాయి. కానీ, ఇద్దరూ స్నేహితులుగా మెలుగుతారు. మ్యాట్రిమోనీలో తన పేరు నమోదు చేసుకుని అబ్బాయిల దగ్గర డబ్బులు దోచే ఖిలాడీ లేడీ సిద్ధి అని వార్తల్లో ఎందుకు వచ్చింది? ఓ మ్యాట్రిమోనీ సంస్థ ప్రజల్ని ఏ విధంగా మోసం చేసింది? పెళ్లి కాని అబ్బాయిలు ఏ విధంగా మోసపోయారు? సిద్ధి ఎవరు? ఆమె నేపథ్యం ఏమిటి? నిజానిజాలు ఏమిటి? అనేది సినిమా చూసి తెలుసుకోవాలి.

**విశ్లేషణ :**
ఆ ఒక్కటీ అడక్కు... క్లాసిక్ టైటిల్. ఆ టైటిల్ తీసుకోవడం సాహసం. పైగా, ఆ సినిమా తీసిన ఈవీవీ తనయుడు 'అల్లరి' నరేష్ నయా 'ఆ ఒక్కటీ అడక్కు' సినిమాలో హీరో కావడం, అవుట్ అండ్ అవుట్ కామెడీ ఎంటర్‌టైనర్ అని చెప్పడంతో అంచనాలు ఏర్పడ్డాయి. ప్రామిసింగ్ ట్రైలర్, పెళ్లి కాని యువకుల కష్టాలు అనే కాన్సెప్ట్ క్యూరియాసిటీ క్రియేట్ చేశాయి. మరి, సినిమా ఎలా ఉంది? అనేది చూస్తే...
ఆ ఒక్కటీ అడక్కు... అవుట్ అండ్ అవుట్ కామెడీ ఎంటర్‌టైనర్ అయితే కాదు! ఆ టైటిల్ తీసుకుని కామెడీ కోటింగ్ ఇస్తూ సీరియస్ సినిమా తీశారు. ప్రస్తుతం చాలా మంది యువతీ యువకులు ఫేస్ చేసే ప్రాబ్లమ్... సరైన పెళ్లి సంబంధం కోసం మ్యాట్రిమోనీ సైట్లను ఆశ్రయించడం! పెళ్లైన అమ్మాయిల నంబర్లను మ్యాట్రిమోనీ సైట్లు అబ్బాయిలకు ఇవ్వడం, మ్యాట్రిమోనీ సైట్లలో యువతీ యువకులకు ఎలాంటి పరిస్థితులు ఎదురు అవుతున్నాయనేది చూపించారు. అయితే... సీరియస్ ఇష్యూ మధ్యలో కామెడీ తగ్గింది.
పెళ్లి కాని యువకుడిగా అల్లరి నరేష్ ఇంట్రో, మరదలిగా జెమీ లివర్ సన్నివేశాలు సరదా సరదాగా ముందుకు వెళతాయి. డైనింగ్ టేబుల్ దగ్గర వెన్నెల కిశోర్ సీన్ హిలేరియస్‌గా నవ్విస్తుంది. అయితే... ఆ తర్వాత కథలో కామెడీ తగ్గింది. సీరియస్ ఇష్యూ డిస్కషన్ ఎక్కువైంది. అదంతా సాగదీసిన ఫీలింగ్ కలుగుతుంది. తమ్ముడికి ముందు పెళ్లి చేసి తాను ఎందుకు చేసుకోలేదు? అని హీరోయిన్ వేసిన ప్రశ్నకు చూపించిన అల్లరి నరేష్ ఫ్లాష్ బ్యాక్ ఆకట్టుకోలేదు. ఎన్నారై పెళ్లి కొడుకుల మోసాలు, మనం తరచూ వార్తల్లో చూసే విషయాలను టచ్ చేశారు. కథలో విషయం ఉంది. ఫేక్ పెళ్లి కూతురు కాన్సెప్ట్ కొత్తది. కానీ, దాని చుట్టూ కామెడీ జనరేట్ చేయడంలో 'ఆ ఒక్కటీ అడక్కు' టీమ్ హండ్రెడ్ పర్సెంట్ సక్సెస్ కాలేదు.

**సాంకేతికంగా**
గోపీసుందర్ పాటల్లో 'రాజాది రాజా....' బావుంది. పిక్చరైజేషన్ కూడా బావుంది. కానీ మిగతా పాటలు ఆ స్థాయిలో లేవు. నేపథ్య సంగీతం సోసోగా ఉంది. సాధారణ సీన్లు తీయడానికి గ్రీన్ మ్యాట్ ఎందుకు వాడారో అర్థం కాలేదు. ఆ డిఫరెన్స్ స్క్రీన్ మీద తెలుస్తుంది. అయితే... ప్రొడక్షన్ విషయంలో నిర్మాతలు రాజీ పడలేదని కొన్ని సీన్లు చూస్తే అర్థం అవుతుంది.

**నటీనటులు**
గణపతి పాత్రలో అల్లరి నరేష్ ఒదిగిపోయారు. క్యారెక్టర్‌కు యాప్ట్ అయ్యారు. అయితే ఆయనకు తగ్గ పంచ్ డైలాగులు, కామెడీ సీన్లు పడలేదు. ఫరియా అబ్దుల్లా నటన ఓకే. హీరో హీరోయిన్ల పెయిర్ బావుంది. పృథ్వీ, గోపరాజు రమణ, ప్రవీణ్, గౌతమి వంటి క్యారెక్టర్ ఆర్టిస్టులను సరిగా వాడుకోలేదు. జెమీ లివర్ ఎక్స్‌ప్రెషన్స్, నటనలో ఆవిడ హుషారు బావుంది. ఫీమేల్ కమెడియన్ లేని లోటు తీరుస్తుందని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు. పైన చెప్పినట్టు వెన్నెల కిశోర్ స్క్రీన్ మీద ఉన్నంత సేపూ నవ్వించారు. హర్ష చెముడు సీన్లు సైతం పేలాయి.

**చివరిగా**
ఆ ఒక్కటీ అడక్కు... స్టార్టింగ్ టు ఎండింగ్ కామెడీ ఉంటుందా? అంటే 'యస్' అని చెప్పలేని పరిస్థితి. ఎందుకంటే... అవుట్ అండ్ అవుట్ కామెడీ సినిమాలో ఫుల్లుగా నవ్వించలేదు. కామెడీ ఒక్కటీ తక్కువైన ఫీలింగ్ కలుగుతుంది. ప్రజెంట్ యూత్, పేరెంట్స్ రిలేట్ అయ్యే కాన్సెప్ట్ ఉంది. దాన్ని సరిగ్గా ప్రజెంట్ చెయ్యడంలోనూ, ప్రజలు ఆలోచించే విధంగా తీయడంలోనూ, నవ్వించడంలోనూ యూనిట్ సక్సెస్ కాలేదు. కొన్ని నవ్వుల కోసమే ఈ సినిమా!

(గమనిక: వ్యక్తిగత జాతకము అనగా వ్యక్తి పుట్టి నపుడు అతని సమయం, స్థలం, జన్మ వివరాలు ఆధారముగా నిర్మించిన జన్మకుండలి ప్రకారము వ్యక్తికి నడుస్తున్న దశలు, అంతర్దశలు ప్రధానము. గోచారం ఫలితాలు చూసుకునేటప్పుడు ప్రధానముగా వ్యక్తిగత జాతకము లోని దశ అంతర్దశలు కూడా కలిపి చూసుకోవాలి. గోచార రీత్యా రాశి ఫలాలు అశుభము గా ఉండి దోషాలు ఉన్నప్పటికీ, జననకాల దశ ఫలములు శుభము గా ఉంటే రాశి ప్రస్తుత అశుభ ఫలితాలు స్వల్పంగానే ఉంటాయి. చిన్న చిన్న పరిహారాలు పాటించి శుభ ఫలితాలు పొందగలరు)

నిర్వహణ :
స్వర్ణకంకణ సన్మానిత,
జ్యోతిష్య చూడామణి,
జ్యోతిర్వాస్తు ప్రజ్ఞా విశారద
డా॥ఈడ్పుగంటి
పద్మజారాణి
91 9849250852,
91 7506976164
padma.suryapaper@gmail.com



# 5.5.2024 నుంచి 11.5.2024 వరకు



## మేష రాశి

అశ్విని 1,2,3,4 పాదములు , భరణి 1,2,3,4 పాదములు కృత్తిక 1వ పాదము

ఈ రాశి వారికి ఈ వారంప్రారంభంలోదీర్ఘకాలికంగా మీకు వేధిస్తున్నా అనారోగ్య సమస్యల నుండి విముక్తి లభిస్తుంది. శత్రువులపై విజయం లభిస్తుంది. శత్రువులు మిత్రులు గా మారతారు ఎక్కువగా ప్రయాణాలు చేయవలసి వస్తుంది ఒక ఆధ్యాత్మిక వేత్తను కలుసుకుంటారు వారి నుండి మీ సమస్యకు పరిష్కారం దొరుకుతుంది. ప్రభుత్వ ఉద్యోగులకు ప్రోత్సాహకరంగా ఉంటుంది వ్యాపార భాగస్తులు మధ్య విభేదాలు వచ్చే అవకాశం ఉంది.మీ సలహా వలన ఇతరులు కి అసంతృప్తి కి అవకాశం ఉంది ఆరోగ్య విషయంలో శ్రద్ధ అవసరం. స్థిరాస్తి కొనుగోలుకు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి మీ కుటుంబంలో ఒకరికి అనారోగ్యం కలిగే అవకాశం ఉంది అదనపు ఆదాయం కొరకు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వేడుకల్లో పాల్గొంటారు



## వృషభరాశి

కృత్తిక 2,3,4 పాదములు ,రోహిణి 1,2,3,4 పాదములు మృగశిర 1,2 పాదములు

ఈ రాశి వారికి ఈ వారం సంతాన విషయంలో శుభవార్తలు వింటారు. చాలాకాలంగా మీ మనసులో ఉన్న కోరిక నెరవేరుతుంది. వాహనాలు నడిపే వారు తగు జాగ్రత్తలు తీసుకోవాలి. సినిమా టీవీ రంగంలో వారికి అనుకూలంగా ఉంటుంది. ప్రయాణంలో నూతన వ్యక్తుల పరిచయం అవుతారు వారి కొరకు మీరు ధనం ఖర్చు పెడతారు. వాయిదాపడిన ప్రయత్నాలు తిరిగి పున ప్రారంభిస్తారు. అనుకోకుండా వివాహ విషయమై పెద్దలతో సంప్రదించి ఒక నిర్ణయానికి వస్తారు గృహ వాతావరణం కొంచెం ఘర్షణ. విద్యార్థులు ఉన్నత విద్య కొరకు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ఆకస్మిక ధన లాభం కలుగుతుంది మీ కుటుంబంలో ఒకరికి దూర ప్రాంతంలో ఉపాధి అవకాశాలు లభిస్తాయి.



## మిధున రాశి

మృగశిర 3,4 పాదములు, ఆరుద్ర 1,2,3,4 పాదములు పునర్వసు 1,2,3 పాదములు

ఈ రాశి వారు ఈ వారంలోబంధువర్గం నుండి సహాయ సహకారాలు పొందుతారు. తోడబుట్టిన వారికి ఆర్థిక సహాయం అందిస్తారు నిరుద్యోగులకు నూతన ఉపాధి కొరకు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. గత కొంత కాలంగా ఆగిపోయిన వృత్తి లేదా వ్యాపారం తిరిగి ప్రారంభించే ప్రయత్నం చేస్తారు. నూతన వస్తువులు సేకరించే ప్రయత్నం చేస్తారు, కుటుంబ విషయాల్లో ఇతరుల సలహాలు అసహనాన్ని కలిగిస్తుంది. ఒక శుభకార్యం లేదా సమావేశం కొరకు దగ్గర బంధువులు ఆహ్వానిస్తారు. ఉద్యోగస్తులకు పై అధికారుల నుండి ప్రోత్సాహం లభిస్తుంది సరైన నిర్ణయం తీసుకోలేరు ఏ పని మొదలు పెట్టినా ఆటంకములు ఎదురవుతాయి మధ్యలో ఆగిపోయే అవకాశం ఉంది.



## కర్కాటక రాశి

పునర్వసు 4వ పాదము పుష్యమి 1,2,3,4 పాదములు ఆశ్లేష 1,2,3,4 పాదములు

ఈ రాశి వారికి ఈ వారం సంఘాసేవచేస్తారు. పదిమందికి ఉపయోగపడే మీ ఆలోచన వలన సంఘంలో పేరు చేస్తుంది ప్రచార కార్యక్రమాల్లో పాల్గొంటారు. మధ్యలో చాలా ప్రోత్సాహకరంగా ప్రారంభమవుతుంది స్నేహితులతో కలిసి ఒక రాజకీయ నాయకులను కలుసుకుంటారు వారి నుండి మీకు కావలసిన పని పూర్తి చేసుకుంటారు. వారి సాయం అనుకున్నట్టు కలుగుతుంది. కష్టాల్లో ఉన్న వారిని ఆదుకునే ప్రయత్నం చేస్తారు గౌరవప్రదమైన వ్యక్తిని నమ్మి ఆశభంగము అవకాశాలు. కొత్తగా చేద్దామనుకొని కార్యక్రమాలు వలన ధనం ఖర్చు కలిగే అవకాశం ఉంది నమ్మినవారి చేతిలో ఇబ్బందికి అవకాశం ఉంది. కుటుంబ ఆదాయం పెరుగుతుంది నూతన వస్త్రములు స్త్రీలకు అలంకార వస్తువులు లభించే అవకాశం ఉంది ,



## సింహ రాశి

మఖ 1,2,3,4 పాదములు, పుబ్బ 1,2,3,4 పాదములు ఉత్తర 1వ పాదము

ఈ రాశి వారికి ఈ వారంఆరోగ్య విషయంలో శ్రద్ధ వహించండి. అజీర్ణ సమస్యలు బాడీ పెయిన్స్ కీళ్ల నొప్పులు కలిగే అవకాశం ఉంది. కుటుంబంలో ఒకరికి ఉపాధి అవకాశాలు కలుగుతాయి అనుకోకుండా దగ్గర బంధువులు సహాయ సహకారాలు అందిస్తారు ఆకస్మిక ధన లాభం కలుగుతుంది. వృత్తిరీత్యా దూరప్రాంత ప్రయాణం చేయవలసి వస్తుంది. ఆర్థికపరంగా మీరు ఎదురుచూస్తున్న ధనంలో కష్టం మీద కొంత లభిస్తుంది. చాలా కాలంగా మీరు పడుతున్న కష్టనష్టములు నుండి కొంత ఊరట లభిస్తుంది. దైవ బలంతో ఎదురవుతున్న వాటిని జయించండి. వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు గతంలో దూరమైన ఆత్మీయులు తిరిగి కలుస్తారు. స్థిరాస్తులు అమ్మే ప్రయత్నం చేస్తారు అయితే వాటికి సరైన ధర రాక వాయిదా వేద్దామనుకుంటార



## కన్యా రాశి

ఉత్తర 2,3,4 పాదములు, హస్త 1,2,3,4 పాదములు చిత్త 1,2 పాదములు

ఈ రాశి వారు ఈ వారంలోఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు ఆశ్రమాలు సందర్శిస్తారు. అధికారులను కలుసుకుంటారు భార్య లేదా భర్తకు వృత్తిలో అభివృద్ధి కొరకు ప్రయత్నం చేస్తారు.దూర ప్రాంతంలో ఉపాధి కొరకు ప్రయత్నం చేస్తారు ఎలక్ట్రానిక్ వస్తువులు అధిక ఖర్చుతో కొనుగోలు చేస్తారు. వ్యక్తిగత ఆకర్షణ గౌరవం పెరుగుతాయి స్థిరాస్తుల పై ఆదాయం పెరుగుతుంది ఆరోగ్య విషయంలో వైద్యులు సంప్రదిస్తారు పిల్లల విద్య కొరకు ఎక్కువ ధనం ఖర్చు చేయవలసి ఉంటుంది గతంలో మీ నుండి దూరమైన మిత్రుడు తిరిగి కలుసుకుంటారు. వాహనాలు రిపేర్ చేస్తారు. కుటుంబ ఆదాయం పెరుగుతుంది వివాహ ప్రయత్నాలు చేసే వారికి కాదనుకున్న సంబంధమే తిరిగి వచ్చే అవకాశం ఉంది. కుటుంబంలో శుభకార్యాలు గురించి చర్చిస్తారు



## తులారాశి

చిత్త 3,4 పాదములు స్వాతి 1,2,3,4 పాదములు , విశాఖ 1,2,3 పాదములు

ఈవారం ఈ రాశి వారినూతన ఉపాధి కొరకు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. మీ అదనపు ఆదాయం కొరకు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ఆత్మీయులు ఒకరు మిమ్మల్ని ఇబ్బందులకు గురిచేసే అవకాశాలు ఉన్నాయి. ముఖ్య వ్యవహా రాలు, ఖర్చులు అవకాశం ఉంది. వేడుకల్లో పాల్గొంటారు. గురువులను కలుసుకుంటారు పుణ్య కార్యక్రమాల కొరకు విద్యార్థుల చదువు కొరకు సహాయం చేస్తారు. గృహావసరాలకు అవసరమయ్యే అధునాతన వస్తువులు సమకూర్చుకుంటారు పనివారు ఇబ్బంది పెట్టే అవకాశం ఉంది. జీవిత భాగస్వామి ఆదాయం పెరుగుతుంది. ప్రభుత్వానికి చెల్లించవలసిన బకాయిలు చెల్లిస్తారు అధికారుల నుంచి ఒత్తిడి ఉంటుంది బంధువులకు ఆర్థిక సహాయం చేస్తారు, రుణాలు తీర్చే ప్రయత్నం చేస్తారు.



## వృశ్చిక రాశి

విశాఖ 4 పాదము అనురాధ 1,2,3,4 పాదములు, జ్యేష్ఠ 1,2,3,4 పాదములు

ఈవారం ఈ రాశి వారి నూతన ఉపాధి కొరకు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. మీ అదనపు ఆదాయం కొరకు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ఆత్మీయులు ఒకరు మిమ్మల్ని ఇబ్బందులకు గురి చేసే అవకాశాలు ఉన్నాయి. ముఖ్య వ్యవహారాలు, ఖర్చులు అవకాశం ఉంది. వేడుకల్లో పాల్గొంటారు. గురువులను కలుసుకుంటారు పుణ్య కార్యక్రమాల కొరకు విద్యార్థుల చదువు కొరకు సహాయం చేస్తారు. గృహావసరాలకు అవసరమయ్యే అధునాతన వస్తువులు సమకూర్చుకుంటారు పనివారు ఇబ్బంది పెట్టే అవకాశం ఉంది. జీవిత భాగస్వామి ఆదాయం పెరుగుతుంది. ప్రభుత్వానికి చెల్లించవలసిన బకాయిలు చెల్లిస్తారు అధికారుల నుంచి ఒత్తిడి ఉంటుంది బంధువులకు ఆర్థిక సహాయం చేస్తారు, రుణాలు తీర్చే ప్రయత్నం చేస్తారు. తప్పనిసరిగా మీకు ఇష్టం లేకపోయినా కొన్ని పనులు చేయవలసి ఉంటుంది



## ధనస్సు రాశి

మూల 1,2,3,4 పాదములు పూర్వాషాఢ 1,2,3,4 పాదములు ఉత్తరషాఢ 1వ పాదము

ఈ రాశివారు నూతన వ్యక్తుల కొరకు ధనం ఖర్చు చేసే వారిచేతిలో మోసపోయే అవకాశం ఉన్నది. మంచి గురువు లభించటం వలన అనుకున్న లక్ష్యం పూర్తిచేస్తారుధైర్యంతో పనులుప్రారంభిస్తారు.విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలు ఏర్పడతాయి. చాలా కాలంగా ఎదురు చూస్తున్నఆత్మీయులను కలుసుకుంటారు ప్రారంభంలో దాచాలనుకున్నా విషయం బహిర్గతమై ఇబ్బంది కలిగె అవకాశం ఉంది. నూతన ఉపాధి అవకాశాలు కొరకు ప్రయత్నాలు చేస్తారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు ఏర్పడతాయి. పెద్ద వారి ద్వారా ఆర్థిక సహకారం అందుతుంది. ఉద్యోగులకు పనిలో ఒత్తిడి బాధ్యతలు పెరిగే అవకాశం ఉంది సంతాన విషయంలో శుభవార్తలు వింటారు. ఇంకా మంచి ఫలితాలు కొరకు శనివారం రోజు హనుమాన్ ఆలయం దర్శించడం ద్వారా మంచి ఫలితాలు కలుగుతాయి



## మకర రాశి

ఉత్తరషాఢ 2,3,4 పాదములు, శ్రవణం 1,2,3,4 పాదములు ధనిష్ఠ 1,2 పాదములు

ఈ రాశి వారికి మనసులో ఉన్న ఆలోచన నిజమయ్యే సూచనలు ఉన్నాయి. ఉద్యోగంలో అభివృద్ధి పై అధికారుల నుండి గుర్తింపు పొందుతారు. కొత్త విషయాలు తెలుసుకుంటారు. వ్యక్తిగత శ్రమ ఎక్కువ ఉంటుంది. చాలా కాలంగా ఎదురు చూస్తున్న ఒక వార్త వింటారు దూరప్రాంత ప్రయాణం చేయవలసి ఉంటుంది ప్రయాణంలో కొత్త ఆధ్యాత్మిక పరిచయాలు ఏర్పడతాయి దానివలన మంచి ప్రయోజనం ఏర్పడుతుంది. మీ తెలివి తేటలకు గుర్తింపు గౌరవం కలుగుతుందిప్రభుత్వ టాక్సులు చెల్లిస్తారు వివాహ ప్రయత్నాలు ఫలిస్తాయి ప్రియమైన వ్యక్తులను కలుసుకుంటారు. కొత్త విషయాలు తెలుసుకుంటారు ప్రయత్నాలు ఫలిస్తాయి. స్నేహితుల ద్వారా లాభాన్ని పొందుతారు ఒక ముఖ్యమైన శుభకార్యాలలో పాల్గొంటారు



## కుంభ రాశి

ధనిష్ఠ 3,4 పాదములు శతభిషం 1,2,3,4 పాదములు, పూర్వాభాద్ర 1,2,3 పాదములు

ఈ రాశి వారికి విదేశంలో ఉన్నటువంటి మిత్రుల నుండి శుభ సమాచారం అందుకుంటారు కొన్ని సందర్భాల్లో మీరు అనుకున్నవి అన్నీ మీరు అనుకున్న దానికన్నా, ఎక్కువ ఫలితం పొందే అవకాశం ఉంది మంచి లాభాలతో, చక్కని ఆలోచనా నైపుణ్యములతో ప్రారంభమవుతుంది, చాకచక్యంతో అనుకున్న కార్యక్రమాలు పూర్తి చేస్తారు.అధికారులతో శత్రుత్వం రాకుండా జాగ్రత్తలు పడాలి. ఆత్మీయులు అనుకున్నవారు మీకు మొఖం చాటు చేసే అవకాశం ఉంది. మీరు చెప్పిన విషయాన్ని మీ మిత్రుడు గాని బంధువులగాని అర్థం చేసుకోలేరు మీయొక్క ఆలోచనలకు, అక్కడ జరిగే పనులకు సంబంధం ఉండకపోవచ్చు అయితే చివరకి మీమాటే నెగ్గుతుందిఅత్యంత ఆత్మీయులు తో ఏదో కారణం వల్ల అపార్థలకి అవకాశం ఉంది.



## మీనరాశి

పూర్వాభాద్ర 4 వ పాదము ఉత్తరాభాద్ర 1,2,3,4 పాదములు రేవతి 1,2,3,4 పాదములు

ఈ రాశి వారికి గృహంలో వాతావరణం అసంతృప్తి. వృత్తిలో మార్పు కొరకు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ఈ వారం ఋణ ప్రయత్నాలు ఫలిస్తాయి. ముఖ్య విషయంలో ఒక నిర్ణయానికి వస్తారు చాలా కాలంగా వాయిదా పడుతున్న ఒక ముఖ్యమైన పని ఈ వారం లో పూర్తవుతుంది.నిరుద్యోగులకు ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి విద్యార్థులకు ప్రోత్సాహకరంగా ఉంటుంది. ప్రారంభం గ్రహ మార్పు వల్ల సంతాన విషయంలో శుభవార్తలు వింటారు. వివాహం కాని వారికి కొంతవరకు వివాహ నిశ్చయ అవకాశం ఉంది. రాజకీయ రంగంలో వారికి కొంతమేర కష్టం పైన అనుకూలంగా ఉంటుంది భార్య భర్తలు గాని ప్రేమికుల గాని విహార యాత్రకు పెడతారు ఆనందంగా గడుపుతారు.


నేహా శెట్టి